Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

102865

★ ప్రజాస్వామికాల సహాయానికై అమెరికా వ్యయము ★

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

★ అబిసీనియులు ఇటాలీయులను తరిమి కొట్టుట ★

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ పుష్య శు॥ ౧౫ (౧౧-౪-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౨౦

ఆఫ్రికాలో ఇటాలీయుల దుర్గతి

అన్ని రంగాలలో బ్రిటిషువిజయ పరంపరలు

లిబియాలోకిదూకుటకు జర్మనుసేనల సంసిద్ధత?

ఇటలీబ్రిటనులయుద్ధము

ఆఫ్రికాలో లిబియాయందు బ్రిటిషువారిసేనలు టోబ్రుకుచుట్టును చేర్చబడుచున్నవి. జనవరి ౯ వ తేదినాటికి ఈసేనలు టోబ్రక్ కు పడుమటిదిశగ ౩౦-౪౦ మైళ్లదూరములోనున్నట్లు ౯ వ తేదినాటి వార్తలు తెల్పినవి. బ్రిటిషువారియంత్రాయుధప్రయోగసేనలు టోబ్రుకుకు దక్షిణంలో ఎల్ ఆడెం విమానాశ్రయాన్ని పట్టుకొన్నవి

ఉత్తరఆఫ్రికాసముద్రతీరంలోని ఉత్తమమునైన ప్రకృతిసిద్ధమునైన హార్బరులలో టోబ్రుకు ఒకటి దీనినుండి దక్షిణానికి బార్డియాకును ఎల్ ఆడెంకును రెండు మంచిరోడ్లుపోవును ఎల్ ఆడెంనుండి డెర్నాకు కంకరరోడ్డున్నది. ఎల్ ఆడెంనుండి మెకిల్లికిపోవురోడ్డుతో కలుపుటకుమోటార్లునడువవీలైన ఒకబాటగలదు. వీటివలనటోబ్రుకు ప్రాముఖ్యము తెలియగలదు.

డిసంబరు ౯ వ తేదినుండి పడుమటిఎడారిలో బ్రిటిషువారు క్రొత్తగాప్రారంభించి సాగించినపోరాటములో బ్రిటిషుసేనలనుమొత్తము ౯౪౦౦౦ ఇటాలీయ సైనికులుపట్టుపడిరి. ఈక్రొత్తదాడిలో బ్రిటిషువిమానాలతోకూడ అమెరికావారి విమానాలుకొన్నిచేరి శత్రుసైనికరహస్యములనుకనుగొనివచ్చుచున్నట్లుఇప్పుడేలయటపెట్టబడినది.

సూడానులోకొసాలాకు వాయవ్యదిశలో ఇటాలీయులు వదలివేసిన సెరోబాటిబ్ అనుస్థానాన్ని జనవరి ౭ వ తేదినను, కన్యాలోబూ నాను జనవరి ౯ వ తేదినను బ్రిటిషుసేనలు పట్టుకొనినట్లువార్తలువచ్చినవి. సూడానులో ఇటాలీయులవి రెండుప్లాటూనుసేనలు నష్టమైనవి.

మొత్తముమీద బ్రిటిషువారికి ఈసారివిజయపరంపరగానున్నది.

ఇక తక్కినవిమానాలదాడులవార్తలు. ఈదాడులలో ఇటలీవారిదాడులచే బ్రిటిషువారికి నష్టముకైనట్లు బ్రిటిషువారుఅంగీకరించుటలేదు. కాని బ్రిటిషువారిదాడులచే ఇటలీవారికి చాలనష్టము కలిగినట్లుబ్రిటిషువారుచెప్పుచున్నారు. జనవరి ౬ వ తేదిన టోబ్రుకు, డెర్నా, మర్తుబాలపై బ్రిటిషు విమానాలుబాంబులువేసెను. టోబ్రుకులో ఒకశత్రువిమానమును అవిక్రిందకూల్చి, మరొకదాన్ని నాశముచేసెను. తక్కినవాటికిమంచిదెబ్బలు తగిలెను. బ్రిటిషువారివిమానంఒకటి కనపడలేదు. జనవరి ౪ వ తేదిన ట్రిపోలిపై బ్రిటిషువారు ఘోరంగాబాంబులువేసిరి. తూర్పు లిబియాలో బునివాయందు భూమిపైనుండిన అనేకమునైన ఇటాలీయువిమానాలపై బ్రిటిషువారు జనవరి ౭ వ తేది అనేకమునైన బాంబులనువేసిరి. మర్తుబాలో ౧౧ శత్రువిమానాలు తగులబడిపోయెను, తక్కినవి పాడయ్యెను, గజాలాలో ఒకటిచాలాపాడయ్యెను, మరొకటి పనికిమాలినదయ్యెను. టిమిలో ౭ విమానాలుమండిపోయెను. బెంఘాజి, టోబ్రుకులపైకూడ తీవ్రమైనదాడులుజరిగెను. జియరబూబును వాయవ్యదిశలో ఇటాలీయా నౌకలపై బాంబులువేయబడుటచే చాలానష్టముకలిగెను, ఎరిట్రియాలోని మసారాపై జనవరి ౬, ౭ వ తేదిలలో బ్రిటిషువారు బాంబులువేసిరి,

ఇప్పుడు ఇటలీదక్షిణభాగంలో ఓడరేవులవద్ద ౫౦౦ జర్మను విమానాలు, ౧౦౦౦౦ జర్మనుసైనికులు లిబియాలోకి ఇటాలీయసేనలసహాయార్థము పోవుటకై సిద్ధముగానున్నట్లు కొందరనుచున్నారు, వీరుసముద్రందాటి లిబియాలో ప్రవేశించి ఇటలీసేనలకు ఏమాత్రంసహాయపడుదురో అనునదంతయు సందేహావిషయమే.

అబిసీనియాలో "బ్లూనైల్" నదిగట్టున గుబ్బాఅనుచోటినుండి అబిసీనీయులు ఇటాలీయులను తరిమేసినారు. అబిసీనీయులకు బ్రిటిషు విమానాలుతోడ్పడినవి ఇపుడు కెన్యా, అబిసీనియాలమధ్య సరిహద్దువద్ద బ్రిటిషుసేనలు అబిసీనియాను ఇటలీనుండివదలించుటకై వేచియున్నవట

ఇటలీ, గ్రీసుల యుద్ధము

అల్బేనియాలో మంచుగడ్డలుకరిగి శీతోష్ణస్థితి సేనలచర్యలకు అనుకూలమగుటచే గ్రీకుసేనల పురోగమనవేగము హెచ్చినదికాని, ఇటలీసేనలు తేరుకొనుటలేదు. జనవరి౧౦వ తేదినాటికి గ్రీకుసేనలు వాలోనాకు చేరుకొనుటకు చాలముఖ్యమైన క్లిసూరాపట్టణమును ఆక్రమించినవి. ఆతరవాతం ఇంకా ఇతరచోట్లకూడ చాల ముఖ్యశత్రుస్థానములను పట్టుకొన్నవి. ఇటాలీయసేనలు పూర్వంలోపోగొట్టుకొన్న ప్రదేశాలను తిరిగి రాబట్టుకొనుటకు చేసిన ప్రయత్నములెల్ల గ్రీసులచే విఫలముచేయబడినవి. ఇటాలీయసేనలు వెనుకవైపు క్రొత్తస్థానాలకు చేరుకొనుచున్నవి. గ్రీకుసేనలకు వందలకొలది ఇటాలీయసైనికులును, అపార ఇటాలీయయుద్ధసామగ్రియు వశపడుట జరుగుచున్నది. జనవరి౯వ తేదిన గ్రీకులు యూగోస్లావుసరిహద్దుకు ౨౦ మైళ్ళదూరంలో మాసోద్రా పోలిసుకుసైబుతిదిశలో ఇటాలీయులదాడులను చెదరగొట్టినవి.

ఇంతవరకు అల్బేనియాలోని యుద్ధంలో ౧౨౦౦౦ నుండి తమ సైనికులు మరణించిరనియు, ౪౫౦౦ మంది గాయపడిరనియు ఇటాలీయాధికారులు జనవరి౧౦వ తేదిన ప్రకటించినారు.

ఇక మిగిలినవిమానాల దాడులసంగతులు జనవరి౬వ తేదిన వాలోనాపై బ్రిటిషు విమానాలు బాంబులువేసినవి. ఈదాడినుండి ఒక్కబ్రిటిషు విమానము తిరిగిరాలేదు. ౭వ తేదిన ఎల్బాసన్ పై బ్రిటిషువిమానాలు బాంబులువేసినవి.

కొరిట్జాపై ఇటాలీయులు బాంబులు వేయుటచే ౩౦ యిండ్లు నాశనమైనవి. ౧౦౦ మందికిగాయాలైనవి ఇదేరాత్రి ఇటలీలోని నేపిల్సుమీదను, పాలర్మోమీదను బ్రిటిషు విమానాలు బాంబులనువేసినవి. నేపిల్సులోని ఒక ఇటాలీయ యుద్ధనావకు అక్కడి కొన్ని యిండ్లకును, రైల్వేస్టేషనుకును దెబ్బలుతగిలినవి. ౯వ తేది ఇటాలీయువిమానాలు మాల్టాపై దాడిచేసినపుడు మాల్టాలోని బ్రిటిషువారు ౫విమానాలను క్రిందికికూల్చిరి

జనవరి౧౦వ తేదిన గ్రీకుడిస్ట్రాయరు నౌకలు ఏడ్రియాటికు సముద్రంలోకిపోయి అక్కడినుండి వాలోనారేవులోని ఇటాలీయనౌకా సంపదపై ఫిరంగులను వర్షించినవి

బ్రిటను జర్మనీల యుద్ధము

బ్రిటనుపై జర్మనువిమానాలు జనవరి౧-౭ వ తేదులలో రాత్రులందు వాతావరణము అనుకూలముకాలేనందువల్ల దాడిచేయలేదు. పగటివేళలందు కొద్దిగా దాడులుచేసినవి ౧వ తేదిరాత్రులు అక్కడక్కడ కొద్దిగా బాంబులువేయుటచే కొన్నియిండ్లు నష్టమైనవి.

జనవరి౭వ తేదిరాత్రి లండను బ్రాడుకాస్టింగు హౌసుమీద బాంబులు రెండుసార్లుపడి పెద్ద నష్టం కలిగించినవి. ఈసమయమునందు చనిపోయిన బ్రాడ్కాస్టింగు ఉద్యోగస్థులలో అనేకులు స్త్రీలు.

జనవరి౫వ తేది లండనుపైన ప్రధానలక్ష్యాన్ని పెట్టుకుని జర్మన్ విమానదళాలు దాడులుజరిపి బాంబులువేసినవి.

అనేకభవనాలు నష్టపడినవి. కొంతమందిమనుష్యులు చనిపోయినారు. కొందరుగాయపడిరి.

౬వ తేది లండనుప్రాంతంలో, కెంటులో, తూర్పుమండలాలలో ఒకజర్మన్ విమానం ఎగిరి అనేకసార్లు బాంబులువేసినవి. ఇళ్ళకూ మకానాలకూ కొంతనష్టంవాటిల్లినది. కొద్దిమంది ప్రజలుకూడా చనిపోయిరి. కొందరుగాయపడిరి.

ఇటీవల విమానదాడిలో నష్టంపొందినభవనాలలో వెస్టుమినిస్టరు కెథీడ్రలు, వెస్టుమినిష్టరుసిటీ హాలు, దేవాలయములున్నూ చేరియున్నవి. ఎవరికీ ప్రాణాపాయం కలుగలేదు.

జనవరి౯వ తేది కొన్ని జర్మన్ విమానాలు విడివిడిగా పట్టపగలువచ్చి, ఇంగ్లాండుమీద అక్కడక్కడ తిరుగుతూ బాంబులన్ని వేసివెళ్లడాన్ని నేడుయత్నించెను ఈవిధంగావచ్చిన ఒకజర్మన్ విమానాన్ని అంగ్ మెరింగ్ సమీపంలో సముద్రతీరాన బ్రిటిషువిమానాలు కూలవేసినవి.

మిడ్లాండ్సులోని ఒక పట్టణంమీదనూ, ఈస్టుయాంగ్లియాలోని ఒక పట్టణంమీదనూ జర్మనువిమానాలు బాంబులను వేసినవి. అయితే, ఆస్తినష్టంగాని ప్రాణనష్టంగాని ఎక్కువ జరుగలేదు

జనవరి౯వ తేదిరాత్రి ఇంగ్లాండులోను, వేల్సులోను మూడుప్రదేశాలపై బాంబులను వేసినవి. చిచ్చుబాంబులను అధికముగా వేసినవిగాని, ఈసారి బ్రిటిషువారు ఈచిచ్చులపై వెంటవెంట చల్లార్పుటకు ఎక్కువప్రజాసేవకులను ఏర్పాటు చేసియున్నందువల్ల నష్టములు ఎక్కువకలుగలేదు ఈరాత్రి ఇంగ్లాండు పడమటిభాగంలో రెండు జర్మను విమానాలు క్రిందకూల్చబడినవి.

జర్మనీపైనను, జర్మనీఆక్రమించిన దేశాలమీదను దాడికై బ్రిటిషువిమానాలు జనవరి౧-౭ తేదులలో వాతావరణము సరిగాలేనందువల్ల పోలేదు. ౭వ తేదిరాత్రి విల్హెంషేవన్ లో నౌకాశ్రయములు, బోర్కులో విమానాశ్రయము బ్రిటిషు విమానాలనుండి వదలబడిన బాంబుల దెబ్బలరుచిచూచెను. ౯వ తేదిరాత్రి జర్మనీలో మూడు పట్టణాలలో "సింథటిక్ ఆయిల్" తయారుచేసే యంత్రశాలలపైనను, జర్మనీలో నమురేవులమీదను, ఫ్రెంచిసముద్రతీరమునందు జర్మను సేనల ఓడరేవులకు దిగురేవులమీదను, బ్రిటిషువిమానాలు బాంబులను వేసినవి.

థాయిలాండు - ఇండోచైనాలయుద్ధము

జనవరి ౫వ తేదిన థాయిలాండు - ఇండోచైనాల మధ్యసరిహద్దున తీవ్రమైన పోరాటంజరిగినది. థేమారాటు ఉబాన్, బక్కుర్ దహాన్ ను ఫ్రెంచివిమానములు బాంబులువేసినదానికి ప్రతిక్రియగా: థాయివిమానములు బానాంపేన్, సాన్ గ్రూర్, నుపులపై బాంబులువేసినవి.

థాయిసైన్యములు విమానసహాయముతో ... నీసోఫానమున్న ఫ్రెంచివారిపైబడి మూడుఫిరంగులను బట్టుకొని, నాటివి ౬వ తేది యుద్ధముతరిమినవి పారిపోవ్రలోని ఫ్రెంచి ... కి అపార నష్టముకలిగినది.

జనవరి ౯వ తేదినాటికి కాంబోడియాకు ప్రాచీనరాజధాని అంకరువిథిలముల వైపునకు థాయిలాండుసైన్యములు నడుచుచున్నట్లువార్తవచ్చినది. థాయిసైనికులు ఫ్రెంచి ఇండోచైనాలోనికి ఇదివరకే ౨౦ మైళ్లుజొరబడిరి.

హాయిపెట్కు ఈశాన్యమున ౧౬ మైళ్లదూరముననున్న ఆంపిల్ వద్ద థాయిసైన్యదళములను ఇండోచైనా సరిహద్దురక్షకులు ఓడించినట్లును, ఇండోచైనాలోని డాంఫీనుపై సయాంవిమానములు బాంబులువేసినదానికి ప్రతిక్రియగా, థాయిలాండులోని రెండు పట్టణములపై ఫ్రెంచివిమానములు బాంబులు వేసినట్లు ఒకవార్తవచ్చినది థాయిలాండువారిప్రకటనలో ఇట్లు తెల్పబడినది: —

ఫ్రెంచి ఇండోచైనాలో అతిపశ్చిమముగా ఉండే కాంబోడియారాష్ట్రంలోనికి సయాంసైన్యం నడచుచున్నది. ౯౦ థాయివిమానములు కాంబోడియారాష్ట్రమంతటను తీవ్రమైన దాడులుజరిపినవి. ఫ్రెంచివారు రక్షణశ్రేణులను పరిత్యజించి లోపలిభాగమునకు పారిపోయిరి. సరిహద్దుకు ౩౦ మైళ్ళదూరముననున్న సిసోఫాన్ పట్టణంపై అతి తీవ్రమైనదాడి జరుపబడినది. ఆపట్టణంలో చాలాభాగము తగలబెట్టబడినది.

ఫ్రెంచివిమానములపై బాంబులువేసి, అనేకమంది ఫ్రెంచిసైనికులను సయాంవిమానములు హతమొనర్చినవి. తక్కినవారిని చెదరగొట్టినవి.

థాయిలాండు ఇండోచైనాసరిహద్దులలో తీవ్రమైన ఘర్షణలు జరుగుచున్నవి అని ఇండోచైనా రాష్ట్రములలో సైనికపాలనలు ప్రకటింపబడింది.

—

పత్రికకు సెలవు

సంక్రాంతిపండుగ కారణముచే రాబోవుగురువారము సంచిక వెలువడదు.

గో. ప. సం

—

బ్రిటనుకు అమెరికా సహాయముయొక్క అవసరము

చర్చిలుగారు విశదీకరించుట

అమెరికాసంయుక్త రాజ్యములో బ్రిటిషు రాయబారిగా లోథియన్ ప్రభువుస్థానమున నియమింపబడిన హాలిఫాక్సు ప్రభువుగారికి (ఇర్విన్ గారికి) లండనులో జనవరి ౯వ తేదిన ఒసగబడిన విడ్కోలువిందులో ప్రధాని చర్చిలుగారు ఇట్లుప్రసంగించిరి: —

జర్మనిఇటలీ రాజ్యముల నిరంకుశత్వమును ప్రతిఘటించుటలో బ్రిటిషు సామ్రాజ్యమునకు అమెరికా సహాయముచే యనిరో బ్రిటిషు సామ్రాజ్యము ఒక్కటేనిలువబడిపోరి, తాత్కాలికముగా విజయము గాంచగల్గును గాని, అప్పుడుకూడ ... ...

... ... సద్భావస్నేహముల నెరిగిన హాలిఫాక్సు ప్రభువుగారిని రాయబారిగా పంపుచున్నాము.

—

శ్రీవిశ్వబ్రాహ్మణ సేవాసంఘ స్థాపన (లాలాగుడ)

శ్రీవిక్రమనామసం॥ పుష్యశు॥౧౧ గురువారం నాడు సికింద్రాబాదు లాలాగుడ రైల్వేబస్తీ సమీపమునందు శ్రీ విశ్వబ్రాహ్మణసంఘము సమావేశమై విశ్వబ్రాహ్మణాభ్యున్నతిని గూర్చి బ్రహ్మశ్రీ సిద్ధోజు యల్లయ్యాచారిగారు మరియు బ్రహ్మశ్రీ వరటూరి గోవిందాచార్యులుగారు ఉపన్యసించిరి. తదనంతరము సంఘమువారు సిద్ధోజు యల్లయ్యాచారిగారిని ఉపాధ్యక్షులుగాను గట్టోజి అంజయ్యాచారిగారిని ప్రధానకార్యదర్శులుగను సభవారు ఎన్నుకొనిరి.

—

శ్రీ జైనమండలి (బొల్లారం)

పైమండలి సాంవత్సరిక ఎన్నికలు తేది౨౧-౪-౪౦ ఆదివారమున, జైన పాఠశాల భవనమున క్రింది ప్రకారము జరిగినవి.

అధ్యక్షుడు:- శ్రీ పారస్ మల్ గారు

కార్యదర్శి:- ,, ఎస్: ఖైరాలాల్ గారు

కోశాధ్యక్షుడు:- శ్రీ జయచంద్ రాజా గారు

ఈపస్యక్తమండలి యాధీనమున ఒక జాతీయ పాఠశాల మరియొక గ్రంథాలయము నడుచుచున్నది

—

ఐర్లండుకు జర్మనీవారి బెదిరింపు

దండయాత్రకు క్రొత్తసాకు

లండన్, జనవరి ౯

ఐర్లండులోని ఎయిరుపై బ్రిటిషువారు దండెత్త సంకల్పించుచున్నారని జర్మనుప్రభుత్వప్రచారశాఖమంత్రిడా॥ గోబెల్సుప్రచారము ప్రారంభించె. కొన్ని వారములలో ఈదండయాత్ర అల్ స్టరునుండి జరుగనున్నదని స్టాకహోంపత్రికనుండి జర్మనురేడియో ఒకవార్త ప్రకటించెను ఇట్టిసందర్భములో నార్వే, బెల్జియములలో చేసినట్లే జర్మనీచేయునని వార్త తెలుపుచున్నది. నార్వే, బెల్జియముల తాటస్థ్యమునకు మిత్రమండలివారు భంగముకలిగింపనున్నారనుసాకున నాజీలాదేశములపైకివెళ్లియుండిరి.

—

మూలపురుషులైన

అరబ్బులనుండివచ్చిన

కాఫీ పానీయ చరిత్ర

కాఫీపానీయమును మొదటకనుగొన్నగౌరవము అరబ్బులకు ఇవ్వదగినదే కాఫీచరిత్రకు సంబంధించిన ఈక్రింది విశేషములు గమనింపదగినవి.

కాఫీచెట్టు మొదట ఆఫ్రికాఖండంలోని అబిసీనియాదేశంలో కొండలప్రాంతములో దొరకినట్లు కొందరు ప్రామాణికులను మన్నారు. అబిసీనియానుండి క్రీస్తుశకపు ౫వ శతాబ్దములో ఎప్పుడో అరేబియాలోకి తీసికొనిపోబడినది. కాని ౧౫వ శతాబ్దమువరకు అక్కడ కాఫీపంటఎక్కువగా పండించుటజరుగలేదు. మరికొందరు అరేబియాలోపుట్టినదేయనుదురు. ఏదేశము దానిమూల జన్మస్థానమైనను, కాఫీగింజలతో పానీయముచేసేపద్ధతిని, వాడుకలోకి తెచ్చినవారును, కాఫీపంటను ఎక్కువగాపండించునట్లుప్రోత్సాహముచేసినప్రప్రథములునుకూడ అరబ్బులేయని చెప్పవచ్చును.

కాఫీ మొలకయాత్ర

అరేబియానుండి కాఫీని మొదటిసారి యూరపుఖండములోనికి తెచ్చినట్టివారు డచ్చిజాతీయులు అతర్వాత ఫ్రెంచివారు దానినుపయోగింపసాగిరి. భారతదేశంలోకి కాఫీ క్రీ. శ. ౧౬౦౦వ సంవత్సరంలో తేబడెనని కొందరును. ౧౬౯౫వ సంవత్సరంలోనని కొందరును చెప్పుచున్నారు. ఫ్రెంచి గ్వయానాలోనుండి కాఫీమొక్కలనుతీసికొనిపోయి బ్రేజిలులో మొదట కాఫీతోటలనువేసినది ౧౭౨౭వ సంవత్సరము.

ఫ్రెంచివారు ఈమొక్కలను ఇండోచైనాలోకి మొదట ౧౮౭౭వ సంవత్సరములో తీసికొనిపోయిరి. కాని ౧౮౭౮ నాటివరకు బ్రిటిషువారి తూర్పుఆఫ్రికాలోకి కాఫీప్రవేశించలేదు. ఇప్పుడు కాఫీనిపండించేదేశాలలో బ్రెజిల్, కొలంబియా, వెనెజూలా, మెక్సికో, సాల్వేడర్, గౌటిమాలా, కోస్టారికా, నికారగువా, హాయిటి, శాన్టోడామినిగో, జమైకా, పూర్టోరికో, సుమత్రా, జావా, యథియోపియా, కెన్యా, అరేబియా, ఇండియాదేశములు ముఖ్యములైనవి.

కాఫీచేసేపద్ధతులు మారినవరుస

జావా, సుమత్రాలవంటి కొన్నిదేశాలలో ఈనాటికికూడ కాఫీఆకులనువేయించి, పొడిచేసి ఆపొడిని వేన్నీళ్ళలోమరుగనిచ్చి, ఆకషాయముతో పానీయముచేసుకొందురు. కాఫీపండ్లలోని గింజలపొడిని క్రొవ్వులోకలిపి ఉండలుగాజేసి వాటినిగట్టిపోరముగా ఉపయోగించినవారలలో మొదటివారు. ఆఫ్రికాఖండపువారైయుందురు. క్రీ-శ-౮౦౦ ప్రాంతములో బాగుగాపండిన కాఫీపండ్లనునూరి ఉండలుగాచేసియుందురు. తర్వాత అపండ్లను ఎండించి ఆట్లే ఉపయోగించిరి. ౧౦౦౦ ఏండ్లక్రిందట మంచిపండిన కాఫీపండ్లగుజ్జునుండియు, పైచెక్కనుండియు రసముతీసి, అరసంతో సారాయముచేసెడివారు. మొట్టమొదట కాఫీనివాడినవారు ఎండినకాఫీకాయలను చన్నీళ్ళలో నానబెట్టి, కొంతసేపటితర్వాత ఆకాయలనుతీసివేసి అనీటిని త్రాగుచుండిరి. మరికొన్నాళ్ళకు పచ్చికాయలను, పైచెక్కలతోసహా నలగగొట్టి నీటిలో నానబెట్టి, అనీటిఁవడగట్టి త్రాగుచుండిరి.

౧౨౦౦ ఏండ్లక్రిందపండిన కాఫీపండ్లను, గింజలను, పైచెక్కలను నీటిలోఉడికించి, ఆడికాషమును మందుగావాడుచుండిరి. వైద్యశాస్త్రమూలపురుషుడగు హిపాక్రాటిస్గారు తనవద్దికివచ్చిన రోగులకు కాఫీనిమందుగా చెప్పుచుండిరట. మరికొంతకాలానికి కేవలముపైచెక్కలతోనే డికాషనుచేయుచుండిరి ఈడికాషనును సుల్తానాకాఫీ అందురు- దానినిప్పటికిని అరేబియాలో వాడుచున్నారు-

గాంధీజీకి నష్టకమైన సలహాదారు

మౌలానా ఆజాదును గురించి మహాదేవదేశాయి ప్రశంస

జనవరి ౯వ తేదిరాత్రి వర్ధాలో బహిరంగసభలో మహాదేవదేశాయి మౌలానా అబుల్‌కలాం ఆజాదుయొక్క పాండిత్యమును, త్యాగమును, దేశసేవపరాయణతనుగురించి ప్రశంసించిరి- ఆయన అరెస్టయినందువల్ల మహాత్మునికి ఒక నమ్మకమైన సలహాదారు కొంతకాలమువరకు లేకుండాపోయెననిరి-

నానా దేశాలలో మొదటి కాఫీ హోటళ్లు

కాఫీహోటళ్లు ౧౬వ శతాబ్దంలో తుర్కీలోఉండెను- వాటినపుడు "కహ్వెకానీస్" అనుచుండిరి- ఈకాలపుపద్ధతిన మొట్టమొదటి కాఫీహోటలు మొదటిసారి ఇటలీలో ౧౬౪౫వ సంవత్సరంలోపెట్టబడెను- ఫ్రెంచివారును, ఆస్ట్రియావారును తర్వాత ఇంకను మంచిహోటళ్లనుబెట్టిరి- ఫ్రాన్సుప్రధాననగరము ప్యారిసులో ౧౬౭౨లోను,లండనులో౧౬౫౨లోను హేగునగరంలో౧౬౬౪లోను, హాంబర్గులో ౧౬౭౯లోను, వియన్నాలో ౧౬౮౩లోను మొదటిసారి కాఫీహోటళ్లుపెట్టబడినవి.

ఇప్పటిపద్ధతిలో కాఫీవాడుక మొదలు

పైపొట్టుతీసిన కాఫీగింజలనుఎండించి వాడుట ౧౬వశతాబ్దములో ప్రారంభమయ్యెను. గింజలనువేగించి వాడుకొనుటకు మొదలుపెట్టినది పారసీకులు. వారలు అట్లువేగించినగింజలను పొంతముగా నీటిలోఉడకబెట్టి పానీయముచేసికొనువారు. తర్వాత గింజలనుపొడిగొట్టి, అపొడిని కాగుచున్న నీటిలోవేసేపద్ధతి ప్రారంభమయ్యెను. ౧౬వశతాబ్దిలో కాఫీబాయిలరు వాడుకలోకివచ్చెను. లెవాంటులో కాఫీ పొడిని కాగుచున్ననీటిలోవేసినపుడు, దాల్చినిపట్టు, లవంగములుకూడ దానితోకూడవేసి, మరగనిచ్చి అద్రవముతో ఒకబొట్టు అంబరుచేర్చి కప్పులలో ఇచ్చెడివారు.

తర్వాత కొంతకాలానికి తురుష్కులు కాఫీనీళ్లు కాగుచున్నపుడు చక్కెర కలుపసాగిరి. ౧౮వశతాబ్దివరకు కాఫినిచేయుటకై కాగుచున్న నీటితో కాఫీగింజనులను చేర్చుపద్ధతి సాగెను. ౧౬౬౦లో చైనాయందు హాలెండు రాయబారిగా నియుక్తుడైన అధికారి తేనీటితోపాలుచేర్చునట్లే కాఫీతోకూడ పాలు చేర్చిచూచెను. కాఫీకషాయముచేయుట ౧౭౧౧లో ఫ్రాన్సులో ప్రారంభమయ్యెను. అందుకై కాఫీపొడిని ఒక బట్టసంచిలోనుంచి. అసంచిపై సలసలకాగుచున్ననీటిని పోసెడివారు

ఇమిటేషన్ కాఫీలు

కాఫీపై ప్రపంచమంతటను అభిరుచి వ్యాపించుటతోడనే, కాఫీగింజలకుబదులుగా తయారుచేసిన ప్రత్యామ్నాయ పదార్థములు వాడుకలోకి వచ్చెనవి. కాఫీగింజలలోనుండి "కాఫీను" అను విషపదార్థము కొంతవరకుతొలగించి తయారుచేసినకాఫీలు, నీటిలోకరగిపోవునట్టుగా తయారుచేసి [illegible] కాఫీసారములు, కాఫీబిళ్ళలు,కాఫీరొట్టెలు—ఇవి యూరపు ఖండములోను అమెరికాలోనుకూడ ఉపయోగించబడుచున్నవి. ఇమిటేషన్ కాఫీపండ్లనుకూడ తయారుచేయసాగిరి. నీటిని నిజమైనకాఫీపండ్లలో కలిపివేయించెడివారు. అట్లువేయుటవలన నిజమైన కాఫీపండ్లరంగు అందులోనిచమురుకూడ ఇమిటేషన్ పండ్లకు అంటును. ఇంగ్లాండులోకూడ ఇట్టివాటిని ౧౯౫౦లో చికోరీతోతయారుచేసిరి తర్వాత ఫ్రాన్సులో తయారుచేసిరి.

చికోరీవాడుక ౧౮౦౦లో హాలెండులో ప్రారంభమయ్యెను. ఇపుడుకాఫీతోకూడ ఎక్కువగాకలుపుచున్నది ఈచికోరీయే. దీనిని [illegible] మొక్కలవేళ్ళనుకోసి, ఎండించి, వేగించినతర్వాత వాటితోతయారుచేసెదరు చికోరీమాత్రమేగాకుండ పప్పుధాన్యాలు, ఉలవలు, బీనులు పరాఠాలు, [illegible] మొక్కజొన్నలు, ఇంకను [illegible] శాకపదార్థములు, ఎండించివేగించిన [illegible], ఎండు [illegible] మొ- వీటిని కలిపి అనేకదేశములలో వాడుదురు. కాని [illegible] కల్తీనిషేధించు శాసనములను కొన్నిదేశములలో చేసినతర్వాత, అట్టికల్తీలు తగ్గిపోయినవి

నవ్యసాహిత్య పరిషత్తు

౮వ సమావేశము

ఆహ్వానసంఘమువారి విజ్ఞప్తి

హైదరాబాదు(దక్కన్) జనవరి ౬

నవ్యసాహిత్యపరిషత్తుయొక్క ౮వవార్షికసమావేశమును హైదరాబాదునగరములో జరుపుటకై శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమునకు ఆహ్వానముపంపబడెను ఈ ఉద్దేశంతో ఇదివరలో ఏర్పడుతూన్న ఆహ్వానసంఘము భాషానిలయయాజమాన్యమున పనిచేయుటకు నిశ్చయించినది. నవ్యసాహిత్యపరిషత్తును తెలంగాణమునకు ఆహ్వానించడంఇదేమొదటిపర్యాయము. ఆధునికవిజ్ఞానము అనంతముఖాలుగాప్రసరిస్తూంది. కవిత్వము, లలితకళలు, వచనవాఙ్మయము, నవలలు నాటకములు, ఏకాంకనాటిక, చిన్నకథ, వార్తాపత్రికాప్రపంచము, దేశచరిత్ర, ప్రకృతిశాస్త్రములు, విజ్ఞానసర్వస్వనిర్మాణోద్యమము, విమర్శ (సారస్వతము, చారిత్రకము)ఆంధ్రసంస్కృతి, ఆంధ్రభాషాప్రచారము, ఆంధ్రగ్రంథాలయములు. ఇత్యాదిగాఉన్న వాఙ్మయవీథుల్లోఆంధ్రులుఎంతవరకునడిచారు? ముందేమి చెయ్యవలసివుంది? మన వైజ్ఞానికాదర్శములేమిటి? ఈమనోహరమన్నన్నింటినీచర్చించి మార్గదర్శకమైన సమాధానంఇచ్చేబాధ్యత నవ్యసాహిత్య పరిషత్తుమీదవుంది. పరిషత్తుసమావేశమును జయప్రదంగా చేసేబాధ్యత ఆంధ్రులమీదవుంది. కావున యావదాంధ్రంలోవున్న సోదరసోదరీమణులంతా ఆహ్వానసంఘమువారి కార్యభారమునందు చేయూతనొసగువారుగాఉండి,సమావేశవిషయకమైన ఉత్సాహముతోను, ధనరూపమైన ఔదార్యముతోను తోడ్పడగలరని ప్రార్థన రు 3 లకు తక్కువకానివిరాళము చెల్లించినమహనీయులు ఆహ్వానసంఘసభ్యులుగ పరిగణింపబడతారు. అధికస్యఅధికం ఫలంఉండనేఉంది.

హైదరాబాదు సికింద్రాబాదు [illegible] సారస్వతసేవచేస్తూన్న సంస్థలప్రతినిధులను వీలైనంతవరకు ఆహ్వానసంఘకార్య నిర్వాహకవర్గంలో చేర్చినాము. పరిషత్సమావేశమును జయప్రదంగా నిర్వహించేబాధ్యతప్రధానంగా తెలంగాణావాసులమీదఉన్నదని వేరేమనవిచేయనక్కరలేదు. కావున జిల్లాలలోని ఆంధ్రసంస్థలును, ఉదారవ్యక్తులును విరాళములను సమృద్ధిగచెల్లించి కార్యనిర్వహణమునందు ఆహ్వానసంఘమునకు తోడ్పడగలరనిప్రార్థన.

విరాళములను ఆహ్వానసంఘ కోశాధ్యక్షునకు చెల్లించిరసీదుపొందగలరు ఉత్తరప్రత్యుత్తరములను ఈచిరునామాకువ్రాయవలెను. శ్రీకార్యదర్శిగారు నవ్యసాహిత్యపరిషత్తు, ఆహ్వానసంఘము. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము. సుల్తాన్ బజారు, హైదరాబాదు దక్కన్

ఆహ్వానసంఘ కార్యనిర్వాహకవర్గము

౧. అధ్యక్షులు శ్రీ రాజా బహద్దరు వేంకట రామారెడ్డిగారు, ఓ. బి. ఇ. ౨. ఉపాధ్యక్షులు. శ్రీకర్నల్ శంకరశాస్త్రి, ౩.శ్రీఆచార్య రాయప్రోలు సుబ్బారావు, ౪. శ్రీబూర్గుల రామకృష్ణారావు, ౫.శ్రీమతి రంగమ్మ ఓబలరెడ్డి గార్లు. ౬. సంయుక్తకార్యదర్శులు. శ్రీఇల్లిందలసీతారామారావు,౭. శ్రీఖండవల్లిలక్ష్మీరంజనం, ౮. భాస్కరభట్లకృష్ణారావు గార్లు, ౯. కోశాధ్యక్షులు. శ్రీ రావాడ సత్యనారాయణగారు, ౧౦. అనధికారసభ్యులు శ్రీ మందుముల రామచంద్రరావు, ౧౧. శ్రీనాగులపల్లి కోదండరామరావు, ౧౨. శ్రీనందగిరివేంకటరావు, ౧౩. శ్రీమతి యల్లాప్రగడసీతాకుమారి, ౧౪. శ్రీమతిఇల్లిందల సరస్వతీదేవి, ౧౫. శ్రీ టి.యస్ దేవేంద్ర, ౧౬. శ్రీరామచంద్రారెడ్డిగారు, ౧౭. శ్రీకలువకొలను వేంకటరామయ్య. ౧౮. శ్రీ శిరోమణి సి. హెచ్. రంగాచార్యులు. ౧౯. శ్రీ బిమరు వేంకటశేషయ్య, ౨౦ శ్రీబూర్గుల రంగనాథరావు, ౨౧.శ్రీ వెల్దుర్తి మాణిక్యారావు,౨౨.శ్రీ శ్రీవట్టికోటఆళ్వారుస్వామి,౨౩.శ్రీనందూరివేంకటకృష్ణమాచార్యులు, ౨౪. శ్రీవల్లూరిబసవరాజు, ౨౫. శ్రీసంగిసెట్టిబాబయ్య, ౨౬- శ్రీ బాపట్లకృష్ణమూర్తి, ౨౭- శ్రీనెల్లూరి కేశవస్వామి, ౨౮- శ్రీగుండవరంహనుమంతరావు. ౨౯- శ్రీచెన్నారెడ్డిగార్లు.

ఇట్లు

భాస్కరభట్ల కృష్ణారావు.

సంయుక్తకార్యదర్శి.

మధిర తాలూకా

ప్రచారకుని విజ్ఞాపన

మా తాలూకా దక్షిణపు హద్దు వాల్గు మైళ్లలో గల బ్రిటిషు ఆంధ్రము మొత్తము తాలూకా గ్రామములన్నియు కోసు గా ఉత్తరమున ఆనుకొని యెనుబది మైళ్ళ పయిన గల ఆ గ్రామములు మూడువంతులు అడవులతో దాగిరియాతలాడుచుండును. ప్రచారమునకు పలు కష్టములుకలవు ప్రభుత్వ ఉద్యోగులు కూడా వారి కార్యక్రమము సాగించుటకు ప్రజలయుద్దేశములగ్రహించుటకు వలనుపడని ప్రదేశము ఇంకా కలవు ఇప్పుడిప్పుడే రోడ్లుపడుచున్నవి యింకను ప్రభుత్వమువారు జనులుపడుబాధలు గుర్తించుచో ఈ అడవులు రోడ్లమయము చేయవచ్చును. అపుడుగాని ప్రజల బానెలుతొలగ నేరవు అని సంఘప్రచారకులగు వానిరెడ్డి వెంకటపతిగారు తెలుపుచున్నారు. మరియు ఈదిగువవిధముగ కూడా తెలుపుచున్నారు. నేను ఈ అడవులమధ్యగల గ్రామములలో ప్రచారము చేయుచున్నను మలేరియా వ్యాధులతో మునిగితేలుచున్న ఈ ప్రజలను చూచి నా హృదయము విచారగ్రస్తమగుచున్నది. ఆరోగ్యవిషయములు బోధించుచున్నాను. సంఘమునకు మెంబరులుగా చేరుచున్నారు. కనీసము వేయిమంది సభ్యులనైనా చేర్చనిది నేను రాజాలను. ఈ వైపు తహసీలుదారుసాహెబుగారు వచ్చినారు ప్రజలను ఆదరముతో జూచుచు మీకష్టమెట్టి! మీకొరకే ప్రభుత్వమువారు మమ్ములనియమించినారు. చెప్పుకొండని సెలవిచ్చినారు, మలేరియా బాధితులను చూపించిరి త్రాగుటకు నీరు దొరకని ప్రదేశములు చెప్పుకొనిరి నడచుటకైన బాటలు సరిగ లేవని చెప్పుకొనిరి బ్రతికియుండుటకు వైద్యశాలయున్ను నీరుత్రాగుటకు భావులున్నూ నడచుటకుత్రోవలున్నూ దయచేయించండని సవినయముగ కోరిరి. దానికివారు ప్రజలుపడునష్టములకు నేను సహింపజాలను ఈ అడవులలో అనారోగ్యముతో మీరుపడుబాధ హృదయవిదారకమైనది నేను గట్టిగా ప్రభుత్వమునకు వ్రాసి మీకోర్కె ఫలింపచేయుదును అనినచ్చ చెప్పిరి చండ్రుగొండ యను గ్రామములో హిందూ మహమ్మదీయులకు స్మశానవాటిక కొరకు వివాదయుండెను. వారిలో నిముఖ్యుల పిలిపించి నారివారి భావములలో లీనమై ఇరుపక్షములకు నష్టములేని విధమున రాజీపెట్టినవిధానము నామనస్సునకు తృప్తి నొందించినది యిట్టి అధికారులు చాల అరుదుగా యుండురు వీరు నవయువకులు తెలవిన విజ్ఞాని. కష్టములు లెక్క చేయనిధీరుడు ప్రజలను ఆదరముతో జూచెడి క్షేమహృదయముకలవాడు వీరికి భగవానుడు ప్రజలకష్టముల తీర్చుటకు దీర్ఘాయువు నొసంగుగాకయని ప్రకటించుటకు తాలూకా సంఘమును కోరియుండిరి.

ఇట్లు,
మిరియాల నారాయణగుప్త,
సంఘకార్యదర్శి

రైతు ఆత్మహత్య.

కరీంనగరం, ౫-౪-౧౩౫౦ ఫ,

(విలేఖరి)

కరీంనగరు తాలూకాలోని మాకుంట గ్రామంలో ఈ కిస్తు భూమి కిస్తు వెళ్ళ జాలక కంకనాల సగసయ్య యనురైతు ఆత్మహత్య చేసుకున్న విషయములో నీక్రిందివివరాలు తెలియవచ్చినవి ఇతనికి ఇద్దరు తమ్ములున్నారు. వీరు వేరుగా నేయున్నారు. వీరు ముగ్గురుకలిసి ఈ సంవత్సరపు పుజాస అబికిస్తుల రకము నిరుటిబకాయిందరకము కలిసి సుమారు ౭౦ రూపాయలు చెల్లించవలసియున్నవి. అందులో ౨౦ రూ. ఆత్మహత్యచేసుకున్నయతడు చెల్లించవలసియున్నదని పటేలు పట్వారీలు చెప్పిరి. దానిలో ౭౪ రూ. నిరుటిబకాయిందగలదు, ౨౦ రూ. అప్పుసంపాదించుట కితడు చనిపోవునప్పటికి నాలుగు రోజులుముందునుండియే ప్రయత్నము మొదలుచేసెను. కానిఎక్కడా అప్పు దొరకలేదు. ఈయేడు పంటయేమియు పండలేదు. మక్క జొన్న అలికి తెవిత్తనాలదండుగ నేకాక కలుపుకూలికూడ చేతికందకుండగ దగిలినవి. వేసెనగ నువ్వులు అలికి తెవిత్తనాలకు, కలుపుకోతకూలికు సరిపోయే అంతనే పండినది. నాల్గుకుంచాల (౩౨ శేర్లు) అనుములు మాత్రము వస్తె గుడాలు చేసుకొని బుక్కి జీవనము గడుపుచున్నారు, ఇంటిలో సుందులకైనా వేరే ధాన్యపువిత్తు ఒక్కటైనా లేదు. ఇంటిలో వెండి బంగారు నగలుగాదు గదా? ఇత్తడిబోష్లుకూడ లేవు. మామూలివి రెండు దొడ్లు తప్ప వేరే చరాస్తియేమియు లేదు. ఏ వైనఅమ్మి కట్టుదమన్నను నేమియు లేకపోవుట చేత ఇక మానము పోవునేమోయనుదిగులు కిస్తు సమీపించుటచే ఎక్కువైనది. ౧౫-౪-౫౦ న నాడుగూడ ఎక్కడనైన అప్పుపుట్టునేమోయని పగలెల్లతిరిగి తిరిగి నిరాశాహతుడై రాత్రివరకు ఇంటికి తిరిగివచ్చెను. యథాప్రకారము తిని ఇంటిలో పండుకొనెను. రాత్రి ఎప్పుడో లేచిపోయి ఇంటి ప్రక్కన నే యున్న గుడిసెలో ఉరిబెట్టుకొనెను మరునాడు పొద్దుకనే అతని తమ్ముడు ఆగుడిసెపైపు పోగా గుడిసెలో పీనుగు కనబడెను.

ఇతనికి భార్యయు వరుసగా ౧౦, ౭, ౩. సంవత్సరాల ముగ్గురు మగపిల్లలునువున్నారు. పాపము వీరు నిరాధారులైపోయినారు. వీరికిప్పుడేతిండిలేక అల్లాడుచున్నారు ముందు కరినోపవాసాలతో కాలముగడుపుట తప్ప వేరేవీరికేమున్నది?

గిరుదావరు చర్యలు

కొమురెడ్డిపల్లి, ౮-౪-౧౩౫౦ ఫ.

(స్వ. వి.)

ఈ గ్రామము మహబూబునగర హల్లాలో చేరియున్నది, ఇచ్చటిగిర్దావరు బాధలు ఎక్కువగా నున్నవి. రైతులు ఇతని ... వల్ల ... ఎకొయతు దరఖాస్తులు పెట్టుచున్నారు (ఇతరవివరాలు ప్రకటించుటకు వీలులేదు) రైతులపైఅధికారులకు తెలుపుకొనవలెను.

(గో. ప)

మాఫీలు దొరకలేదు

కోశిగి, ౫ ఇస్ఫంజార్ ౧౩౫౦

ఈ గ్రామమునవాబు సాలారుజంగు బహద్దరు గారి జాగీరులో చేరిన తాలూకా గ్రామము. దీని క్రింద సుమారు ౩౨ గ్రామములుగలవు. "ఇక్కడి ప్రజలకనేక యిబ్బందులు గలవు. ఎంతో కాలమునుండి వసూలగుచున్న అక్రమపట్టీ ఆగుదలవాయిని జాగీరువారు నిరుడు దయతో రద్దుపరచి ప్రజలగౌరవాదరములకు పాత్రులయినారు, కాని సర్కారువారు పన్నులవసూలును గురించి యేర్పాటుచేసిన తేదులకు ముందే రైతులనుండి అబీపన్నులు చాలామట్టుకు వసూలు చేయబడినవి. ఈ సంవత్సరమిచ్చిన ప్రత్యేక మాఫీలను అమలు చేయకయే- అబీకిస్తులు చాలమట్టుకు వసూలు చేసినారు." అని రైతులు తాలూకాదారు గారికి ఒక దరఖాస్తు యిచ్చుకొన్నట్లు తెలియవచ్చుచున్నది.

కొత్తగూడెం ఆర్యసమాజములో హరిజనభక్తుడు

కొత్తగూడెం జనవరి ౭

కొత్తగూడెం ఆర్యసమాజమందిరములో యున్న శ్రీమాన్ పండిత్ నారాయణరెడ్డి (ఆర్యసమాజప్రచారకులు) చింతల వెంకటయ్య అనే హరిజనుని తనశిష్యునిగా యేర్పరచుకొని అతనికి సంధ్యమొదలైన ఆర్యసమాజసిద్ధాంతములు నేర్పిన పదిరోజులలో అతడు ఆర్యసమాజ సిద్ధాంతములను పూర్తిగా నమ్మి అభిభక్తుడై ఆర్యసమాజామృతములో మునిగితేలుతున్నాడు. అతడు బీదవాడైనప్పటికి ప్రతిరోజు నేయి నెయ్యితో ప్రుదయం సాయంత్రం హవనముచేయించే యుద్దేశ్యములోయుండి తనయింటివద్ద సంధ్యాహవనసభయున్ను జరుపవలయునని ప్రచారకులగు శ్రీమాన్ పండిత నారాయణరెడ్డిగారిని కోరినందున వారు అందులకు అంగీకరించి నేటి ప్రుదయం, సాయంకాలం సంధ్యాహవనము కొరతలేక జరిపిరి- తదుపరి రెండుపూటలు సభజరిగను- ఆసభయందు మనభక్తుడైన వెంకటయ్య చాలామంది హరిజనులను బంధువులను పిలుచుకొనివచ్చి, శ్రీమాన్ పండిత నారాయణరెడ్డిగారుచెప్పు వైదిక ధర్మవాక్యములను వినిపించెను.

౧౯౪౧ సం॥ జనాభా

ది. 27, 28, ఫిబ్రవరి 1వ మార్చి 1941 (సన్ ౨౭,౨౮,౨౯ తర్వాత ౧౩౫౦ ఫసలీ) శ్రీవిక్రమనామసంవత్సర ఫాల్గుణ శు ౧,౨ ౩లు జనపరిగణనము (మర్దుంషుమారి) జరుగును. ఆసమయమందు యిక్కడ నుదహరింపబడిన విషయములను తప్పక తాము గమనింప ప్రార్థన.

దేశభాషలయందు శ్రద్ధగల ఆంధ్రహిందువులందరు తమమాతృభాష తెలుగు(ఆంధ్రము) అనియు, జాతిహిందువనియు, మతము కులము ఉన్నదున్నటుల వ్రాయింపవలయును.

మర్దుంషుమారీసమయమున కొందరు తాము జనగణన చేసెదమని మర్దుంషుమారీ ఆఫీసరుకు తెలిపి ప్రార్థించి అవకాశము కలుగజేసికొని జనులందరిని తమకిష్టమువచ్చినట్లు వ్రాసి హిందూజాతిని, మాతృభాషను-కులమును-మతమును నశింపజేయ సమకట్టినట్లు తెలియుచున్నది. కనుక అట్టిదురన్యాయములు జరుగకుండ ధార్మికులుగూడ తాము జనపరిగణనము చేసెదమని ప్రభుత్వమునకు తెలిపి యదార్థముగు కృషి నిసలువుదురేని మనహిందూజాతికి గొప్ప లాభము కలిగించినవారగుదురు

ఆర్యసామాజికులు హిందువులందరు తమమతములో జేరినట్లును అందరు ఆర్యసామాజికులే అయినట్లును ప్రభుత్వమునకు ఈ మర్దుంషుమారీ ద్వారా తెలుప ప్రయత్నించుచున్నారు. హిందూజాతియే లేదు అందరు ఆర్యులేయని కరపత్రముల ద్వారా దుష్ప్రచారము చేయుచున్నారు. హిందూజాతియే లేనియెడల ఈ యార్యసామాజికులే తమప్రకటనలయందు హిందూజాతికి గొప్పనష్టము వచ్చునని వ్రాయుటయెట్లు కుదురును.

ఆర్యసామాజికుల దుష్ప్రచారమునకు లోబడరాదను దిగ డిశంబరు 1940వనాటి మాసభ్లీకుత పీలును గమనించి మాతృభాషతోపాటు హిందీ నిగూడ చెప్పవలసినదనియిప్పుడు వ్రాయుచున్నారు. హిందీమాతృభాషగలవారలు హిందీని చెప్పుట ధర్మము గాని ఆంధ్రులు సహితము హిందీని చెప్పుటవలన హిందీమాట్లాడువారలు యెక్కువజనులుగలరని ప్రభుత్వమువారికి తోచినతోచవచ్చును. తద్వారా మాతృభాషల తొలగించి హిందీని ప్రోత్సహించుచు పాఠశాలలయందు ఆవశ్యపఠనీయముగ నేర్పరచగలరు అట్టిపరిస్థితులలో మాతృభాషకు (తెలుగుకు) నష్టము కలుగుటనిశ్చయము.

ఈ విషయములన్నిటిని ఆంధ్రాభిమానులు బాగుగ ఆలోచించుకొని జనాభా (మర్దుంషుమారీ) సమయమున జాతిహిందూ జాతిభాష ఆంధ్రభాష యనియు కులము-మతము ఉన్నదున్నటులను చెప్పి పూర్వతౌన్నత్యమును సత్యమును కాపాడుకొందురుగాక.

ఇట్లు విధేయుడు
వంగపల్లి నీలకంఠం

ప్రకటించబడని వ్రాతలు

ఈ క్రిందివిషయాలనుగూర్చి మాకు చేరియున్న వ్రాతలను ప్రకటింపజాలనందుకు విచారపడుచున్నాము.

౧ ఆముడుబాకులకు ఆంధ్రమహాసభాధ్యక్షుల వారిరాక (ఇట్టివార్త ఆంధ్రమహాసభాధ్యక్షులవారి సంచారవార్తలో ఇదివరకే యివ్వబడియున్నది.)

౨ మహబూబునగరంలో హరికథ

౩ సీతారాంబాగు ఉభయవేదాంతవర్ధని సంస్కృతపాఠశాలలోనికి రానీయబడని ఒకపిల్లవాని మొఱ

కరీంనగరంలో ఆల్బిగ్రంథాలయదుస్థితి.

౫ వీరభద్రస్వామివారికళ్యాణమహోత్సవము

౬ నిరియాలగూడెం పోలీసుదఫేదారు వింతచర్యలు [పేరు, వివాసములతో కూడ ప్రకటింపనిచ్చుచో, సవరించి ప్రకటించబడును. పేరు, వివాసములను పూర్తిగా తెలుపలేదు.)

౭ పాల్వంచతాలూకాలోని వాసారం కాపురస్థుడగు ఒకవైశ్యుని మధిరతాలూకాలోని బుగ్గవాడు గ్రామానికిపోవునపుడు ఇంకొకవైశ్యుడు కఱ్ఱతో కొట్టినసంగతి (వ్రాసినవారి పేరు, టపాలతో కూడ పూర్తిగాలేదు. ఆ పేరుతో కూడ వార్తను ప్రకటింపనిచ్చుచో, సవరించి ప్రకటించెదము)

... సేవ, అడ్వొకేటల

... దర్పమువిశదంగా తెల్పగోరుచున్న... వెంకట... నరసింహారావుగారివ్యాసము ... ఆపివేసినాము. ఈ వ్యాసము ... కరపత్రముగా ముద్రించుకొనుటభావ్యము)

౧౧ "భార్యవదలివేయుట... స్త్రీకి స్వాతంత్ర్యము ...

... [illegible]

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర పుష్య శు॥ ౧౬

సోమవారము

బాలికలకు ఉర్దూనిర్బంధము

ముషీరెదక్కన్ పత్రికకు ప్రభుత్వ ప్రకటనశాఖవారు బాలికల విద్యావిషయమున ప్రభుత్వము వారవలంబించిన పద్ధతిని వివరించుచు ఇట్లు తెలిపినారు.

"బాలురకు బాలికలకు ప్రాథమిక తరగతులలో ఇదివరలో మాతృభాషలలోనే విద్యచెప్పింప బడుచుండెను. ౧౩౪౭ ఫసలీలో విద్యాశాఖవారు ప్రభుత్వవారికి తెలిపి వారి యనుమతితో బాలికలకు ఎనిమిదవతరగతివరకు వారివారి మాతృభాషలలో విద్యచెప్పించవచ్చును అని సెలవిప్పించిరి. అయితే ప్రభుత్వమువారు దానికి సెలవిచ్చుచు 'ఉర్దూ ప్రభుత్వభాష కావునను మరియు ఉన్నతపాఠశాలల తరగతులలో ఉర్దూలోనే విద్యచెప్పించుచున్నందునను బాలికలకు నిర్బంధముగా ఉర్దూను అధికభాషగా చెప్పించవలెనని ఆజ్ఞాపించిరి.' బాలికలకు ఉర్దూ అధికభాషగా చెప్పించునప్పుడు వారికొరకుగాను తక్కువపాఠాలను ఏర్పాటుచేసినారు"

ఈప్రకటననుబట్టి రెండుమూడు విషయాలు తెలియవచ్చుచున్నవి. విద్యాశాఖవారు బాలికలకు మిడిల్‌స్కూలు అంతమువరకు పూర్తిగా మాతృభాషలోనే విద్యచెప్పించుటకై ప్రభుత్వమువారికి వ్రాసికొనినట్లు స్పష్టమగుచున్నది. కాని ప్రభుత్వమువారే ఉర్దూను నిర్బంధభాషగా ఏర్పాటు చేసినట్లున్నది.

ఉర్దూ మాతృభాష కలవారికి ఉర్దూలో చెప్పించుటలో స్వారస్యమున్నది. ఉర్దూ మాతృభాష కానివారికి మిడిల్ తరగతియేమిటి మెట్రికు తరగతివరకు కూడా వారి మాతృభాషలోనే విద్య చెప్పించుట అవసరమైయున్నది. కాని మిడిల్ తరగతివరకు మాత్రమే మాతృభాషలో చెప్పించుచు పైగా ఉర్దూను నిర్బంధముచేయుట చాల కఠినవిధానమగును. ఇంగ్లీషేమో ఉస్మానియావిధానములోగూడ తప్పదయ్యెను. కావున ఉర్దూ మాతృభాషకానట్టి బాలికలు మాతృభాష ఒకటి, ఇంగ్లీషురెండు, ఉర్దూనిర్బంధము మూడు—ఈ విధముగా మూడుభాషలను చదివితీరవలసినదే అన్నమాట. హిందువులందు బాలికలకు ౧౧ ఏండ్లలోపలనే వివాహమగును. మొన్ననే మన శాసనసభలో ౧౧ ఏండ్లలోపల బాలికలకు వివాహము నిషేధించుడు అని ఒక చిత్తుశాసనము తేగా అది ఓడగొట్టబడెను. అందుచేత మనరాష్ట్రములో సాధారణముగా బాలికలకు ౧౧ ఏండ్లలోపలనే—తుదకు ౧౬వ సంవత్సరాంతమున వివాహమగును. సాధారణముగా అయిదవయేట విద్యాభ్యాసముచేయుదురు. ఏమనుకొని ౧౬వ సంవత్సరపు వయస్సులోనకు బాలికలకు మాతృభాష బాగుండునా లేక ఇంగ్లీషు ఉర్దూ అనురెండు పరభాషలను, ఒక మాతృభాషయు మూడును కలిపి నేర్పించుటయు అందు ఉర్దూను నిర్బంధముగా చెప్పించుటయు ఉచితమా?

ఉర్దూ సర్కారీ భాషకాన దానిని చదివితీరవలెనను వాదము సరియైన తార్కికసిద్ధాంతము కానేరదు. ఇంగ్లీషు బ్రిటిషిండియాలో సర్కారీ భాషకాన ప్రజలందరును ఇంగ్లీషునే నేర్చుకొనవలెనని బ్రిటిషిండియాలో శాసించలేదు. సర్కారీ ఉద్యోగాలకు పోవువారిని మాత్రమే ఇంగ్లీషువచ్చునాలేదా అని చూతురు. ఇక్కడను ఉర్దూలో ఒక ముష్షీపనదో లేక అట్టిసనదునోకలిగి తమ మాతృభాషలలో మెట్రికో అట్టి యితర డిగ్రీనో పొందినవారికి సర్కారీనౌకరీ నిబంధన ఏర్పాటుచేయవచ్చును. కాని మనరాష్ట్రములో డిగ్రీలుపొందిన వారి కందరికినీ నౌకరీలు ఇచ్చుచున్నారా? తుదకు డిగ్రీలు పొందినవారిలో నూటికి ౫ మందికైనను సర్కారీనౌకరీలు దొరుకుచున్నవా? లేదు! లేనప్పుడు సర్కారీభాష ఉర్దూకాన నౌకరీలుచేయని నూటికి ౯౫ వంతున నుండు విద్యార్థులు ఉర్దూను నిర్బంధముగా చదువవలెననుట సరికాదు. బాలురగతియే యిట్లున్నప్పుడు బాలికలగతినిగురించి యేమి చెప్పవలెనో తెలియదు.

కాంగ్రెసువారు "హిందూస్థానీ" భాషను దేశజనులందరును నేర్చుకొనవలెనని ప్రచారము చేయుచున్నారు కదా యనికొందరు వాదింతురు. కాంగ్రెసువారు ఇంకను చాలాచాలా ప్రచారము చేయుచున్నారు. వాటినిగూడ ఈతార్కికులొప్పుకొందురా? పోనీ ఇదొక్క అంశమునైనా సరిగా అర్థముచేసుకొనవలసియుండును. కాంగ్రెసువారు కోరుభాష సులభమగు హిందూస్థానీ. హిందూస్థానీ అనగా ఉర్దూలిపికాని లేక నాగరిలిపికాని కలిగియుండునట్టిది. అనగా హిందువులకు నాగరిలిపి మునల్మానులకు ఫార్సీలిపి ఐచ్ఛికముగా నుండవలెనందురు. సంస్కృతము హిందువులకెట్లో అరబీ వాఙ్మయము మునల్మానుల కట్లుండును. ఉర్దూలిపిలో సంస్కృతశ్లోకాలు, వైదికమంత్రాలు, సంస్కృతసాహిత్యము వ్రాయుటకువీలు లేదు. ఎట్లో వ్రాసిననైన పదిమంది పదివిధాలా ఉచ్చరించి ఇదివరకే చచ్చిన భాష అని అపయశస్సుకన్న సంస్కృతమును మరల ఖూనీచేయగలరు. కావున హిందూబాలికలకు తమ మతవిద్యకై ఉర్దూలిపి పనికిరాదు. ఈ కారణాలచేత కాంగ్రెసువాదము మనకు అనుకరణీయముకాదు.

ఏదియెట్లున్నను మన నైజాముప్రభుత్వమువారు దిక్కులేని అబలలపై కనికరముంచి ముషీరెదక్కన్ వారు అభిప్రాయపడినట్లుగా తుదకు ఉర్దూను పూర్తిగా తీసివేయుటకున్నను ఐచ్ఛికభాషగానైనను చేయగలరని కోరుచున్నాము.

—

కాంగ్రెసుసత్యాగ్రహము

అహమ్మదాబాదులో ౬ వతేదిన కాంగ్రెసు జాతీయోపసంఘసభ్యుడును సబర్మతియందలి హరిజనాశ్రమవాసియునగు గులాం రసూల్ ఖురేషీగారు తమయింటివద్ద "యుద్ధప్రయత్నాలపుకీకలు" వేసి సత్యాగ్రహమొనర్చిరి. పోలీసువారు వారిని అరెస్టుచేసి సబర్మతిసెంట్రల్ జెయిలుకు తీసుకొనివెళ్ళిరి

ఇండియా అసెంబ్లీసభ్యుడున్ను సంయుక్తరాష్ట్రాల పూర్వవిద్యాశాఖ మంత్రియు అయిన పండిత ప్యారీలాలు శర్మగారికి దేశరక్షణ నియమాలక్రింద ౨౧-౧-౪౧ వరకు తేదిన ఒకసంకల్పరము విధిపయిందుకుశిక్ష వేసియుండిరి. వీరికి చాలా జబ్బుగావున్నందున యేసదలులున్ను లేకుండ జనవరి౪వతేదిన వదలినారు.

ఢిల్లీలోవిఖ్యాతులైన ప్రొఫెసరు ని. హెచ్. బెహారీగారు జనవరి౫వతేదిన ఢిల్లీలో సత్యాగ్రహము చెయ్యదలచినందున వారిని౪వ తేదిన ఢిల్లీలో అరెస్టుచేసిరి.

జనవరి౬వతేదివాడు సత్యాగ్రహము గావింపదలచియుండిన బొంబాయికౌన్సిలు డిప్యూటీప్రెసిడెంటు రావుసాహెబ్ సోమన్ గారును, శ్రీ శంకరరావుసాతే యం.యల్.ఏ. గారును ౫వతేదిని అరెస్టుచేయబడిరి.

బొంబాయి అసెంబ్లీలో కాంగ్రెసుసభ్యుడున్ను వర్ధామండల కాంగ్రెసు సంఘాధ్యక్షుడున్నూఅయిన పుఖారాజకోఠారుగారు తాను సత్యాగ్రహంచేస్తానని జిల్లా మేజస్ట్రేటుకు వ్రాసిరి జనవరి౬వతేది ప్రొద్దున హింగనఘాటులో వారిని అరెస్టుచేశారు.

కాశీనగరకాంగ్రెసు సంఘాధ్యక్షుడు సవాయిసింగుగారు జనవరి౬వ తేది సాయంకాలము కాశీకిచేరువనున్న ఒకగ్రామంలో సత్యాగ్రహంచేసి అరెస్టయిరి

కాశీమండలకాంగ్రెసుసంఘాధ్యక్షుడు రామనూరతుమిశ్రగారు అదేసాయంకాలం మరొకగ్రామంలో సత్యాగ్రహంచేసి అరెస్టు అయిరి

కాన్పూరుమండల కాంగ్రెసు సంఘాధ్యక్షుడు వేణీసింగుగారు ఇదేరోజు ఒక గ్రామంలో సత్యాగ్రహంచేసి అరెస్టయిరి.

కాన్పూరునగర కాంగ్రెసుసంఘ కార్యదర్శి హామీదుఖానుగారుకూడ సత్యాగ్రహంచేసిఇట్లే అరెస్టుఅయిరి.

లక్నో పురపాలకసంఘపు ఉపాధ్యక్షుడును సంయుక్తరాష్ట్రాల అసెంబ్లీసభ్యుడును అయిన నారాయణదాసుగారు ముందుగా జిల్లామెజస్ట్రేటుకు సత్యాగ్రహంచేస్తానని తెలియజేసినందున వారిని జనవరి౫వతేదిన వారియింటివద్దనే అరెస్టుచేసిరి. వారికి లక్నో మేజిస్ట్రేటు ఒక సంవత్సరం కఠినశిక్ష వేసిరి.

అల్మోరా మండల కాంగ్రెసుసంఘసభ్యుడును, సంయుక్తరాష్ట్రాల రాష్ట్రీయకాంగ్రెసు సంఘసభ్యుడును, ఆయున దేవదత్తుపంతుగారు, అల్మోరాపట్టణ కాంగ్రెసుసంఘాధ్యక్షుడును ప్యారీలాలుగుప్తగారు సత్యాగ్రహం చేస్తామని అల్మోరాజిల్లా మేజిస్ట్రేటుకు వ్రాసినందున జనవరి ౫వతేదిన వారిని అరెస్టుచేసిరి

సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ్యురాలు శ్రీమతి ఊర్మిళాశాస్త్రిగారు తానుయీజిల్లాలో దాద్రానుతాలూకాలో దబాయీ గ్రామంలో సత్యాగ్రహంచేస్తానని తెలియజేసినందున వారు జనవరి ౬వ తేది మీరటులో స్వగృహంలోనే అరెస్టుచేయబడినారు.

మీరటునగర కాంగ్రెసుసంఘప్రధానకార్యదర్శి రామస్వరూప శర్మగారు తాను ౬వతేది రోహ్టాగ్రామంలో సత్యాగ్రహంచేస్తానని తెలియజేసినందున ఆ తేది పొద్దున మీరటులో అరెస్టుచేయబడిరి.

ఉత్కళంలో సత్యాగ్రహం చెయ్యడానికి అనుమతియియ్యబడిన రెండవజాబితాలో చేరినవారిలో మొదట జనవరి౩వ తేదిన అహమ్మదుల్లా హరుగారు కటకదిజెయిలుకు చేరువ జనవరి ౬వ తేదిమధ్యాహ్నం సత్యాగ్రహం చేసి అరెస్టుఅయిరి.

ప్రతాపఘురుజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు పండిత మునీశ్వరదత్త ఉపాధ్యాయగారు ప్రతాపఘురుకు ౧౬ మైళ్ళదూరంలోఉన్న సంగిపూరులో సత్యాగ్రహంచేసి అరెస్టుఅయిరి.

ఆంధ్రసత్యాగ్రహులు

తెనాలి పురపాలకసంఘాధ్యక్షులును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘసభ్యులును అగు శ్రీ రావి సత్యనారాయణచౌదరి చేస్త్ బి.ఏ.గారు జనవరి ౪వ తేది ౧౧ గంటలకు తెనాలిలో సత్యాగ్రహమొనర్చినందు సత్యాగ్రహము గావించిరి

తెనాలిడిప్యూటీకలెక్టరు, ఆర్.డి. పాలుగారు వారికి ౫ మాసములకఠినశిక్షయు, మూడువందలరూపాయిల జుర్మానాయును, అదిచెల్లింపనిచో, మరిమూడుమాసములశిక్షయు విధించిరి.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కార్యవర్గసభ్యులును, గుంటూరుజిల్లా హరిజనసేవకసంఘ ప్రధానకార్యదర్శియునగు శ్రీకరణం రామస్వామిచౌదరిగారు తెనాలితాలుకాలోని పెదరావూరుగ్రామములో జనవరి ౬వ తేది మధ్యాహ్నము ౧-౨ గంటలకు సత్యాగ్రహముగావించిరి.

తెనాలిడిప్యూటీకలెక్టరుగారు ౯ మాసముల కఠినశిక్షయు, ౨ వందల రూపాయిల జుర్మానాయు విధించిరి

తెనాలితాలూకా పెదపాలెంవాస్తవ్యులును గుంటూరుజిల్లాబోర్డుసభ్యులునుఅగు శ్రీ పుతుంబాక శ్రీరాములుగారు ఆదే ౬వతేది వారిస్వగ్రామమగు పెదపాలెంలో వుదయం ౧౦ ౫౦ టలకు సత్యాగ్రహముగావించిరి. శ్రీరాములుగారికి ౯ మాసములకఠినశిక్షయు, ౨౦౦రూపాయిల జుర్మానాయును, అదిచెల్లింపనిచో మరి రెండుమాసములశిక్షయువిధించిరి.

ఇదేరోజుమధ్యాహ్నం భీమవరంలో శ్రీ భూపతిరాజు సుబ్బరాజుగారు సత్యాగ్రహము చేసిరి. డిస్ట్రిక్టు కలెక్టరుగారువారికి ౬ నెలలకఠినశిక్షయు, రు ౨౦౦ లు జుర్మానాయువిధించిరి. జుర్మానా చెల్లించనియెడల మరిమూడుమాసములు శిక్షనువిధించిరి.

శ్రీపచ్చిమట్ల చినవెంకటరాజుగారు తాడేపల్లిగూడెములో అదేరోజున మధ్యాహ్నము సత్యాగ్రహంచేయగా భీమవరం సబ్‌డివిజనల్ ఆఫీసరుగారు వారికి ౬ నెలలకఠినశిక్షయు,రు౧౫౦లు జుర్మానాయు విధించిరి, జుర్మానాచెల్లించనిచో మరిమూడుమాసములు శిక్షనువిధించిరి.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘసభ్యులు పచ్చిమట్ల వేంకటరాజు (చినవిందకోలను), గదా రఘునాయకులుగార్లు ౬ వ తేది రాచూరు యాదవోలుగ్రామాల్లో యుద్ధప్రతికూలోపన్యాసాలిచ్చి సత్యాగ్రహమొనర్చి అరెస్టుఅయిరి.

భీమవరం సబుడివిజనల్ మేజిస్ట్రేటుఆరుమాసములకఠినశిక్షను పచ్చిమట్ల వేంకటరాజుగారికి విధించిరి. దానితోటి రు ౧౦౦ లు జుర్మానా, అది చెల్లించనిచో మరిమూడుమాసములకఠినశిక్ష విధించిరి.

నర్సాపురంతాలూకాలో రెండవజాబితాలో ప్రథమసత్యాగ్రహి శ్రీయుతపోదూరి పేరరాజుగారు జనవరి ౬ వతేదిన స్వగ్రామమగు పోదూరులో ౫౦ ౧-౨గంటలకు సత్యాగ్రహముచేసి అరెస్టయిరి,

చెంగల్పట్టుజిల్లా, పొన్నేరితాలూకా, పొన్నేరికాపురస్థులున్ను, ఆతాలూకా కాంగ్రెసు సభ్యులునుఅయిన, మాదుపెద్ది మునిరత్నశర్మగారు జనవరి ౬ వతేదిఉదయము యుద్ధవ్యతిరేకప్రసంగము ఉపన్యసించిఅరెస్టయిరి.

పశ్చిమగోదావరిజిల్లాబోర్డుసభ్యురాలును, ప.గో. జిల్లాకాంగ్రెసు కార్యనిర్వాహకవర్గసభ్యురాలును, డా. మూల్పూరిరంగయ్యగారి సతీమణియగు శ్రీమతిమక్కమ్మగారు జనవరి ౬వతేది సాయంకాలం ౪ గంటలకు ఏలూరు పెద్దబజారులో సత్యాగ్రహమొనర్చెను.

ఏలూరు సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు శ్రీ యుస్ అహమ్మదుసాహెబుగారు ఆమెకు 3 నెలల కఠినశిక్షను విధించిరి

రాజమండి జాయింటుమేజిస్ట్రేటుగారు శ్రీమతి పాలకోడేటి శ్యామలాంబగారికి జనవరి ౬వతేదిని ఆరుమాసముల విడిశిక్షనువిధించిరి.

జనవరి ౬ వతేది మధ్యాహ్నం ౧౨ గంటలకు తణుకుగ్రామవాస్తవ్యులును, పశ్చిమగోదావరిజిల్లాబోర్డు మెంబరును, ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనేటు మెంబరుఅయిన శ్రీకొవ్వలి గోపాలరావు తణుకుబజారులో సత్యాగ్రహముజరిపి అరెస్టుయిరి.

నవేరోజును మధ్యాహ్నము ౧౧ గంటకు బెజవాడ కొత్తపేటలోనుండు బెజవాడమునిసిపల్ వైస్ చైర్ మెన్ అయిన గణపతిరావుపాణికుడుగారు సత్యాగ్రహముచేసిరి. బెజవాడ సబుకలెక్టర్ గారు వారికి ఆరువారములు కఠినశిక్ష, రూ ౨౦౦ జుర్మానా, అది చెల్లించనిచో మరిమూడు నెలలు కఠినశిక్షనువిధించిరి. నందిగామతాలూకా కొణకంచి గ్రామమునందు కోయగూరి నాయుడు గారు సత్యాగ్రహము చేసినందుకు గాను సబుకలెక్టరుగారు విచారించి ఒకనెలకఠినశిక్ష, ౫౦ రూపాయిలు జుర్మానా, అది చెల్లించనిచో ఒకనెల కఠినశిక్షయువిధించిరి.

బళ్లారిజిల్లాలో రాయదుర్గమునకు ౨౨ మైళ్ళదూరములోనున్న రేకల్లుగ్రామములో గ్రామచావడిఎదుట ౬ వ తేదిన ౧౧-౪ గంటలకు తెలుగులో యుద్ధప్రతికూలవచనములను పల్కినందులకుగాను, కె. హెచ్. శ్రీరామిరెడ్డిగారు, అరెస్టుచేయడిరి. రామిరెడ్డిగారు, ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెసు కార్యవర్గసభ్యుడు రాయదుర్గముతాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు,

వారికి బళ్లారిసబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు ౬ నెలల కఠినశిక్షను రూ ౨౦౦ జుర్మానా, అదిచెల్లింపనిచో మరిరెండునెలలు కఠినశిక్షనువిధించిరి.

గెడ్లరఘునాయకులు, కొవ్వలిగోపాలరావు, భూపతిరాజు సుబ్బరాజుగార్లు ౬ వతేదిన వరుసగా యాదవోలులోను, తణుకులోను, వేంద్రలోను సత్యాగ్రహంచేసిరి,అరెస్టయిరి.

జనవరి ౫ వతేదిఉదయం గుంటూరుపట్టణంలో గుంటూరుపట్టణకాంగ్రెసుసంఘకార్యదర్శి శ్రీయుం-బి-ప్రసాదుగారున్ను, యేటుకూరుగ్రామంలో గుంటూరుజిల్లాకాంగ్రెసు సంఘసహాయకార్యదర్శి శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారున్ను సత్యాగ్రహముచేసిరి. వారినివెంటనే పోలీసువారుఅరెస్టుచేసిరి.

సూళూరుపేటలో జనవరి ౬ వతేదినుమారు ౧౧౪ గంటలకు శ్రీయుతులు యాగంటి రామలింగముగారు సత్యాగ్రహంచేసిఅరెస్టయిరి.

నారాయణవనంతాలూకా వేపగుంటగ్రామనివాసి చిత్తూరుజిల్లాబోర్డుసభ్యుడు, పుత్తూరుతాలూకాకాంగ్రెసు ప్రెసిడెంటుఅయిన కందేటి మునుస్వామినాయుడుగారు జనవరి ౬ వతేదివుదయము పుత్తూరులో సత్యాగ్రహముచేసి అరెస్టుకాబడిరి. చంద్రగిరి సబ్‌కలెక్టరుగారు వారికి ౯ నెలలుకఠినశిక్షవిధించిరి.

జనవరి ౬ వతేదిన కొనకంచగ్రామములో శ్రీకోయరంగనాయకులుగారు సత్యాగ్రహంచేసిఅరెస్టయిరి

మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుగారు కిరాణీవర్తకులైన శ్రీ మోహన్‌లాల్ మురార్జీమెహతాగారికి జనవరి ౪వతేది 3మాసములు కఠినశిక్ష, రూ 250 జుర్మానాప్రత్యామ్నాయముగ మరిమూడునెలలు కఠినశిక్షవిధించిరి.

ఆంధ్రకాంగ్రెసు సంఘయాజమాన్యమున వీరు 40గంటలకు చిన్నస్వామిదేవాలయమువద్ద హిందుస్థానిలో యుద్ధవ్యతిరేకపు కేకలనువేసియుండిరి

జి. రఘునాయకులుగారు జనవరి ౬వతేది మధ్యాహ్నం 12గంటలకు యాదవోలులో సత్యాగ్రహంచేసినందున వారికి కొవ్వూరుడివిజనలు ఆఫీసరు 6నెలలు కఠినశిక్ష 100రూపాయిలు జుర్మానా,లేక మరి 6నెలలు ఖైదువిధించెను.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ ప్రధానకార్యదర్శి నత్తిరాజు రామమూర్తిగారు ౬వ తేదిమధ్యాహ్నం దెందులూరులో సత్యాగ్రహం చేసిరి. ఏలూరుడివిజను మేజస్ట్రేటుగారు వారికి 6నెలల కఠినశిక్ష విధించిరి.

అనంతపురం జిల్లాబోర్డు వైసు ప్రెసిడెంటు శ్రీ జి. వెంకటరెడ్డిగారు జనవరి౬వతేది సాయంకాలము ౬గంటలకు ధర్మవరములో సత్యాగ్రహము గావించిరి. వారికి 9నెలలు కారాగారశిక్ష, 300 రూపాయిలు జుర్మానా విధింపబడెను.

తమిళకాంగ్రెసు సంఘఅధ్వర్యమున జనవరి ౬వతేదినాడు కందస్వామిదేవాలయమువద్ద శ్రీమతి ఎస్. వి రుక్మిణమ్మగారు సత్యాగ్రహమొనర్చినందులకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుగారిచే మూడుమాసముల శిక్షనువిధింపబడిరి.

ఆంధ్రదేశంలో మొదటి ముస్లిం సత్యాగ్రహి

ఆంధ్రదేశములో ముస్లిములలో యిదివరకెవరు సత్యాగ్రహించియుండలేదు. కర్నూలువాస్తవ్యులు షంషీరుబేగుగారు ౬వతేది సత్యాగ్రహంచేసిరి. వీరు కర్నూలుమండల కాంగ్రెసుసంఘసభ్యులు. కీర్తిశేషుడౌపదయం ఒంటిగంటపులో భారతసేవాసంఘ కార్యాలయమువద్ద సత్యాగ్రహం చేసిరి. సబుడివిజనలు మేజస్ట్రేటు 6నెలలు కఠినశిక్ష 500జుర్మానా,లేక మరి 3నెలలు శిక్షవేసిరి,

భద్రాచలం, జనవరి 7:—

శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు జనవరి ౬వ తేదివుదయం ౧౧గంటలకు భద్రాచలంలో సత్యాగ్రహంచేసిరి. భద్రాచలంజాయింటు మేజస్ట్రేటుగారు వారికి 3నెలలు విడిఖైదు, రూ 200లు జుర్మానా, అది ఇయ్యకుంటే మరిమూడువారాలు ఖైదువిధించిరి.

—

ఆంధ్రముదిరాజ ద్వితీయమహాసభ

చిరివాడ

మద్రాసుప్రాంతములోచేరిన చిరివాడగ్రామము, తాలూకాకనిగిరి, నెల్లూరుజిల్లాలో తేది ౧౫,౧౬ జనవరి ౧౯౪౧ సం,లో మహాసభ జరుగబోవుచున్నది. ఈసభకు ముదిరాజమహాసభ (సోషల్ కాన్ఫరెన్సు) నుండి కొందరుసభ్యులు పాల్గొనుచున్నారు, కావున ముదిరాజు సోదరులు ఆ సభకు ప్రవేశించుటకు ప్రార్థితులు

ఇట్లు

హైదరాబాదు ముదిరాజమహాసభ

కార్యదర్శి

—

నియంతలకు బెదరేము

నియంతశత్రువులకు సహాయము జేతుము

రూజ్వెల్టుగారి సింహగర్జనము

అమెరికా సంయుక్త రాష్ట్రములో ప్రధాన నగరము వాషింగ్టనులో జనవరి ౬వ తేదీ 22వ కాంగ్రెసుమహాసభలో అధ్యక్ష రూజ్‌వెల్టు గారు నొకమహోపన్యాసము గావించిరి ౧౯౧౭సం॥లో జర్మనీపై యుద్ధము ప్రకటించుచు రూజ్‌వెల్టుగారు ఉపన్యసించినతరువాత యింతముఖ్యోపన్యాసమెన్నడును గావింపబడియుండలేదు. ఈ ఉపన్యాసము వినుటకు ప్రజలును, పార్లమెంటు సభ్యులను, ఎన్నాళ్ళనుండియో కనిపెట్టుకొని యుండిరి. క్రిక్కిరిసియున్న సభలో నుపన్యసించుచు అమెరికాయొక్క చరిత్రలో మహాక్లిష్టసమయమున తాను కాంగ్రెసుయెదుట మాటలాడుచుంటినని అధ్యక్షుడు చెప్పెను ఎందుకల్లననగా నేడు బయటిదేశాలనుండి అమెరికాకు కలుగనున్న భయము యింతకుపూర్వ మెన్నడును కలిగియుండలేదనిరి. ౧౭౮౯వ సంవత్సరమునుండియు అమెరికాచరిత్రను సింహావలోకనముగావించి వారిట్లుచెప్పిరి:—

"ప్రతిదేశమునుకబళించి తమకుఅనుకూలకుగు విధమున సంధి చేయింపవలెనను ప్రయత్నము మ్యూనిషుసంధికిపూర్వంనుండిజరుగుచున్నది. ఇంతకంటె ౧౯౧౯సం॥లో జరిగినసంధియే మెరుగు. ఇప్పుడు జరుగుచున్న అన్యాయముకంటె అప్పుడు తక్కువ అన్యాయమేజరిగెనని మనము జ్ఞాపకముంచుకొనవలెను. ఇట్టిపద్ధతికి అమెరికా ప్రజలెంతయువిముఖులు. ప్రపంచమునకెక్కడ బట్టినను ప్రజాప్రతినిధి ప్రభుత్వవిధానమునకు దెబ్బతగులుచున్నది. కొన్నిచోట్ల ఆయుధబలముచే ప్రజాప్రతినిధిప్రభుత్వపద్ధతి నడప ప్రయత్నించుచున్నారు. కొన్నిచోట్ల, విషప్రచారముచే ప్రజాప్రతినిధి ప్రభుత్వవిధానమును తుదముట్టింప ప్రయత్నించుచున్నారు.

మనదేశముయొక్క భావిక్షేమము, మనప్రజాప్రతినిధిప్రభుత్వముయొక్క క్షేమము,మనదేశము నకువెలుపల చాలాదూరమున జరుగుచున్న విషయములపై నాధారపడియున్నవి. ప్రజాప్రతినిధి ప్రభుత్వమును రక్షించుటకై నాల్గుఖండములయందిప్పుడు మహాసమరము జరుగుచున్నది. ఈ ప్రయత్నము నిరర్థకమయ్యెనా, యిరోపా, ఆసియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికాఖండములు నాల్గునుజయించిన వారివశములోనికి వచ్చును"

ఇతరులనుండి అమెరికాకు ప్రత్యక్షముగా దండయాత్రభయములేదని కొందరు తెలిసి తెలియనిమాటలు మాటలాడుచున్నారు. బ్రిటిషు నౌకాదళము బలవంతమై యున్నంతవరకు యిట్టి ఉపద్రవము లేదనిరి.

అన్ని దేశములహక్కులను గౌరవమునరక్షించుటయే అమెరికావారి విదేశాంగపద్ధతి యని యు, అఖరుకు నీతి ధర్మములే జయించుననియు రూజ్‌వెల్టుగారు ప్రకటించి, తన విధానమును మూడు శీర్షికలక్రింద విభజించిరి. ౧సర్వవిధములతమదేశమును రక్షించుకొనుటకు అమెరికావారు సిద్ధసంకల్పులైయున్నారని ప్రకటించుట, ౨దురాక్రమణలను ప్రతిఘటించి పోరుచున్న ధీరులకు అమెరికా సంయుక్తరాష్ట్రములవారు పూర్తిగా సహాయముచేతురు—యిట్లు సహాయముచేసి యుద్ధము అమెరికాకు వ్యాపింపకుండచేతురు, ౩వ నియంతలసంధికి అమెరికావారెన్నడును అంగీకరింపరు, అట్లుఅంగీకరించుటధర్మమునుగాదు—అమెరికాకు క్షేమమును గాదు

బ్రిటనుకు సహాయము

పిమ్మట రూజ్వెల్టుగారు ఇంతవరకు జరిగిన యుద్ధసామగ్రిఉత్పత్తి తనకు సంతృప్తికలుగజేయలేదనిరి "యుద్ధనావలను నిర్మించుమని అనుకొన్నదానికంటె సంతృప్తికరముగానే యున్నది. కాని విమానములఉత్పత్తిమాత్రము వెనుకబడియున్నది. మనము ప్రారంభించినపనులకు యింకా ద్రవ్యము మంజూరుచేయవలెనని నేను కాంగ్రెసువారినడుగుదును. దురాక్రమణయే ముఖ్యోద్దేశ్యము గాకలవారి నెదిర్చి పోరుచున్న వారిసహాయార్థము విశేషముగా ఆయుధసామగ్రి తయారు చేయుటకు యెక్కువద్రవ్యము మంజూరుచేయవలెననిగూడ నేనుకోరెదను మనమును, వారికివిగూడ ఆయుధాగారముగా పనిచేయుట మనము చేయగలపనులలో నత్యంతోపయుక్తమైనది, మనుష్యులు వారికక్కరలేదు. అనేకలక్షలడాలర్ల యుద్ధసామగ్రి వారికవసరము. ద్రవ్యమిచ్చి సామగ్రికొనలేనిస్థితి వారికి త్వరలో రావచ్చును.ప్రస్తుతము ఆయుధములను ద్రవ్యముచెల్లించి పుచ్చుకొనజాలనంతమాత్రముచేత వారు శత్రువులకులొంగిపోవలెనని మనమనజాలము,అనము. ఈఆయుధములను వారుకొనుటకు వీలగునట్లు మనము డాలరురూపముగా ఋణమొసంగవలెనని నేను కాంగ్రెసువారినికోరెదను. వారిచ్చుఆర్డర్లను మన కార్యక్రమములో నే యిముడ్చుకొని, ఆదేశములవారు మనదేశములో నిదివరకు మాదిరిగానే యుండుకూడ యుద్ధసామగ్రిపుచ్చుకొను వీలుకల్పింపవలెనని నేనుకోరుదును. డాలర్లరూపకముగా వారికి ఋణమిచ్చి డాలర్లరూపముగా తిరిగిపుచ్చుకొనవలెనని నేనుకోరను. సమయమెన్నడేనివచ్చునో వారివద్దనున్న సామగ్రియంతయు మనదేశరక్షణమునకు పనికివచ్చును. ఇప్పుడు మనము విదేశములకుపంపు సామగ్రికి బదులుగా యుద్ధము ముగిసిన కొంతకాలములోగా యిట్టివస్తువులుగాని లేక మనముకోరునో మనకు అవసరములై వారుఉత్పత్తిచేయగల యితరవస్తువులుగాని మనకు యివ్వబడును.

నియంతల బెదిరింపులకు భయపడము

"మీస్వాతంత్ర్యపోరాటములో అమెరికనులగు మాకును సన్నిహితసంబంధమున్నదని అమెరికనులగు మనము ప్రజాప్రతినిధి ప్రభుత్వములవారికి చెప్పెదముగాక! మీరు స్వాతంత్ర్యమును తిరిగిసంపాదించుకొని, ప్రపంచములో శ్వేచ్ఛను నెలకొల్పుటకుగాను మేము మా శక్తిసామర్థ్యములనువినియోగించుచున్నాము మీకు మేమిచ్చు ఓడలను, విమానములను, ట్యాంకులను, ఫిరంగులను పంపుచున్నాము— అని మనము ప్రజాప్రతినిధిరాజ్యములవారికి చెప్పెదము గాక! ఇదే మనఉద్దేశ్యము. ఇదియే మనవాగ్దానము. ఈ ఉద్దేశ్యములను నెరవేర్చుటలో మనము నియంతల బెదిరింపులకు భయపడము. తమఆక్రమణములను ప్రతిఘటించు ప్రజాప్రతినిధిరాజ్యములకు మనము సహాయముచేయుట అంతర్జాతీయ న్యాయశాస్త్రమునకు విరుద్ధమనియు, యుద్ధప్రక్రియయనియు నియంతలుగావించు బెదరింపులను మనము లక్ష్యముచేయము" అని రూజ్వెల్టుగారు గర్జించిరి.

త్యాగమునకై స్వదేశీయులకు విజ్ఞప్తి

ఈకష్టసమయమున మందరము త్యాగము చేయ సంసిద్ధులుగా నుండవలెను. ఇప్పటికంటె ముందు దేశరక్షణకార్యములకు కావలసినద్రవ్యములో హెచ్చుభాగము పన్నులనుండిగ్రహింపబడవలెనని నేను నా యజెటు సందేశములో కోరదను. ఈకార్యక్రమమువలన ధనవంతులగుటకెవ్వరును ప్రయత్నింపరాదు. మేము నాలువిధములైన స్వాతంత్ర్యములను రక్షింపబూనుకొనవలెను. ౧, వాక్స్వాతంత్ర్యము తమ అభిప్రాయములను స్వేచ్ఛగా, నిరాటంకముగా ప్రకటించు స్వాతంత్ర్యము. ౨. తమ యిష్టము వచ్చినవిధమున భగవంతునిఆరాధించు స్వాతంత్ర్యము (౩) ఆహారాదికములకు కొరతలేకుండుట (౪) భయములేకుండుట. ఈ నాల్గువిధములైన, స్వాతంత్ర్యములు ప్రపంచములో ప్రతిష్ఠింపవలెను"

ఈదేశము తనభవిష్యత్తును స్వాతంత్ర్యమును వాంఛించు కోటానుకోట్ల స్త్రీ పురుషులచేతులలోనుంచినది. తమస్వాతంత్ర్యమును ఈదేశప్రజలు భగవదర్పణముచేసిరి. స్వాతంత్ర్యమనగా మానవులహక్కుల సంపూర్ణరక్షణము. ఇట్టిస్వాతంత్ర్యపోరాట మెక్కడజరుగుచున్ననుసరే ఆప్రజలకు మనముతోడ్పడెదము. మనప్రజలందరికిని ఏకాశయముండుటవలననే మనకు బలముచేకూరును. ఈఉత్తమభావమునకు జయముతప్ప అన్యమేమియు నుండజాలదు."అని అధ్యక్షుడు చెప్పుముగించెను.

సభలో మాటిమాటికి హర్షధ్వానములు

కాంగ్రెసులో ప్రెసిడెంటు రూజ్‌వెల్టుగారు ఉపన్యసించుచుండగా సభ్యులుమాటిమాటికి కరతాళధ్వనులుగావించిరి, ఆయనఉపన్యాసమునకు పూర్వము సెనెటుసభవారును ప్రజాప్రతినిధిసభవారును ఆయనను మూడవసారిఅధ్యక్షునిగా నభిషిక్తునిగావించిరి వాలెస్‌గారిని ఉపాధ్యక్షునిగా కేసిరి గూఢచారులచే బాగుగా రక్షింపబడినవారై రూజ్‌వెల్టుగారు సభ్యులతోడను, రాయబారులతోడను, అసంఖ్యాక ప్రేక్షకబృందముతోను కిటకిటలాడుచు కన్నులపండువుగా నున్న సభాభవనమును ప్రవేశించెను.

ఫ్రాన్సు జర్మనీ సహకార భంగకారకులు

ఫ్రాన్సులో ప్రభుత్వస్థానము విషీలో జర్మనీవ్యతిరేకవర్గాలకూ, జర్మనీ అనుకూలవర్గాలకూ గలాట్యంగా పోరాటం జరుగుచున్నదని జర్మనీ విదేశాంగ కార్యాలయానికి తెలియుచున్నది. ఫ్రాన్సుజర్మనీలనడుమ ఎటువంటి రాజకీయ సహకారముకూడా సహించలేని ఒకమూటము ఉన్నదనీ, ఇదే ఇట్టి సహకారానికి జరిగే ప్రయత్నాలన్నిటినీ పాడుచేస్తున్నదనీ ఒక జర్మను విదేశాంగ కార్యాలయప్రముఖు డన్నాడు.

టర్కీ విదేశాంగ విధానము

ప్రధానమంత్రిగారి నొక్కిచెప్పుట

అంకారాలో టర్కీ జాతీయమహాసభలో టర్కీ విదేశాంగ విధానమునుగురించి ప్రధానమంత్రిగారు ఈమధ్యజరిగిన అంతర్జాతీయరాజ్యాంగములను దృష్టియందుంచుకొని టర్కీ అనుసరించుచున్న విధానమే యుక్తమైనదని స్పష్టపరచిరి. [illegible]

ఉర్దూ ప్రాశస్త్యము

హై. ఆ. సర్ అక్బరు హైదరీ గారి బోధ

హైదరాబాదు(దక్కను)హైదరాబాదు నగరములో ఇదారె అదబ్బియాతె ఉర్దూ అను సంఘ వార్షికోత్సవములో సర్ అక్బర్ హైదరీగారు జనవరి ౯ తేదీ ఇట్లు మాటలాడిరి:—

హిందూస్థానములోని భాషలలో ఉర్దూ ఒకముఖ్యమైన భాష మరియు నిజాం రాష్ట్రమునకు యొక్క రాజభాషయైయున్నది అందుచేత మాకిది చాలాప్రియమైనభాష. ఈభాషాసేవచేయు వారిని మేము గౌరవింతుము.

ఇదారె అదబ్బియాతె ఉర్దూసంఘము ఉర్దూభాష ఉద్ధారార్థమయి యీ పదియేండ్లనుండి మంచిపనిచేసినది.

ఈ ఇదారాకు ఇంతలో సొంతభవనము లభించును.అప్పుడుమరింకను ఎక్కువ సేవచేయగలదు.

ముదిరాజసోదరులకు విన్నపము"

ముదిరాజజాతివారు వివిధప్రాంతములయందు వివిధనామములచే అనగా ముతరాసి, ముతరాచ, తెనుగు, తెలగ, తెనుగు,బంటు,కోలి, నాయకు, పరియుకబలిగేరు అను పేరుగలైన నామములచే పిలువబడుచున్నారు. నిజమైన నామము "ముదిరాజ్" అని చరిత్రలయందు గలదు. ముదిరాజయను యేకనామముతో మర్దుంషుమారియందు వ్రాయించవలయును [illegible]

బి. వెంకటరాం

వకీలు హైకోర్టు

గోలకొండ గ్రంథాలయము

గోలకొండ వాచకములు

వేంకటరామ అండుకో సికింద్రాబాదువా రీ చాలాసుంచినపనిచేసినారు. వారునిజాం రాష్ట్రములోని ఆంధ్రబాలురకుపయోగ యుక్తముగా నుండునట్లు ఇంతవరకు ఈ వాచకములను (బొమ్మలబాలశిక్ష) యుక్తముగా ప్రకటించినారు. వాచకములన్నియు చాలాఅందముగా ఆకర్షణీయముగానున్నవి. ప్రతి వాచకములోను శ్రీమహా ఘ. నిజాంప్రభువుగారి త్రివర్ణచిత్రపటమును అందముగాముద్రించినారు. ఈగ్రంథాల నన్నింటిని శ్రీమాన్ శిరోమణివిద్వాన్ చ. రంగాచార్యులుగారు రచించినారు. ఉస్మానియా విద్యాపీఠములోని లెక్చరారు గారగు శ్రీశల్లెం నలఁ నాగభూషణరావు ఎం.ఏ., బి., గారు పరిశీలించి పీఠికను వ్రాసినారు.

బొమ్మల బాలశిక్ష

ఇది ౩౦ పుటలగ్రంథము నిండుగాబొమ్మలతోనిండినది. అదియే సరియైనపద్ధతి. బాలురు సులభముగా గ్రహించుటకుగాను సులభమైన అక్షరములతో కూడిన చిన్న చిన్న పదాలిచ్చినారు.

గోలకొండవాచకము— మొదటితరగతి

ఇది ౭౦ పుటలగ్రంథము ఇదియు పుటపుటలోను బొమ్మలుకలదైయున్నది. పెద్దఅక్షరములతో చిన్నచిన్న వాక్యాలతోను కూడినదై యున్నది.

గోలకొండవాచకము— రెండవతరగతి

ఇది ౧౧౫ పుటలగ్రంథము, ఇందు సులభపద్యాలు, జంతువులకథలు, ఒకటి ఆరకథలు గ్గడు, సర్ సయ్యద్ అహమదు ఖాన్ జీవితము, సులభముగా పిల్లలకు అవసరమగునంతవరకు మాత్రమే వ్రాసినారు. సంధులు, కఠినపదాలు పెద్ద పిల్లలు వాడరాదుఁ లేదు. ఇదొకగొప్పవిశేషము, మా అభిప్రాయములలో మైసూరురెండవ తరగతి పుస్తకాలలో యదార్థవాలు, ఉత్తసంధులు, దుర్ఘటకృతికము, అరసున్నలు పెట్టి పిల్లలకు బాధించుటకంటే మరిచెడుకష్టయుండదు. ఈ గ్రంథములో ఈనూతనపంథను త్రొక్కినందులకు శ్రీ శిరోమణి రంగాచార్యులు గారు అభినందనీయులు.

మూడవవాచకము

ఇందు ౧౧౫ పుటలుకలవు. పూర్వగ్రంథాలవలెనే పద్ధతము ఇందు విషయాలుకూడా పెరిగినవి. వివిధవిషయాలను ఏరి అవసరమగు వాటిని ఇందుకూర్చుటవిశేషము. కొందరు భారతీయపురుషుల యొక్కయు అధునిక భారతీయ మహాపురుషుల యొక్క జీవితములను తేటభాషలో సంగ్రహముగా యిచ్చియున్నారు, తుదిలో సుమతి, వేమనపద్యాలు కొన్నికలవు. నీతి కథలు, జంతు వృత్తముల వివరణములుకలవు.

నాల్గవవాచకము

ఇందు ౧౭౦ పుటలుకలవు. ఇదియుసచిత్రమే. "మనప్రభువును" గూర్చి ప్రారంభములోనే ఒకమంచిపాఠముగలదు. ఇందు నీతికథలు, గృహపరిశ్రమలుకొన్ని విజ్ఞానవిషయాలు, పూర్వ తెనుగుకవులకథలు, నీతిపద్యాలు వ్రాయబడి కూర్చబడినవి.

అయిదవవాచకము

ఇందు ౧౭౦పుటలుకలవు. ఇందువిషయాలు బాగాపెంచివ్రాసినారు. ఈగ్రంథములో వ్యాకరణనియమములు పాటింపబడినవి. ఇదే సరియైనపద్ధతియే. ఇందులు పైవాచకాలలోకంటె వివిధవిషయాలు ఇంకనుఎక్కువగానే కలవు. తుదిలో చిత్రపద్యాలుకొన్ని నీతి పద్యాలుకొన్ని ఇయ్యబడినవి.

ఈ అన్నిగ్రంథాలలోని ఇంకొక విశేషమేమంటే ప్రతిపాఠముతర్వాతనే కఠినపదాలకర్థము, తెనుగుజాతీయముల కూర్పు, వాటిఅర్థము ఇయ్యబడినవి. ఇదిచాలామంచిపద్ధతి. అర్థభాగము కన్న జాతీయభాగము చాలామంచిపద్ధతి.

ఈ వాచకాలన్నికూడా తెనుగుపిల్లలకు నిజాంరాష్ట్రములోని పరాక్రమబద్ధిలో గదివించుటకు యోగ్యంగా వున్నవి.

హిట్లర్ ముస్సోలినీ సమావేశము

క్రొత్త పద్ధతిని గూర్చి ఆలోచన

యుద్ధవిరామ వ్యవహారములలో శివశేఖర అంశిక 3వ ఇనుండా మార్షల్ పెటేన్ గారు తీవ్రం గా ప్రతిఘటించుచుండుటవల్ల ఫ్రాన్సు—జర్మనీ రాయబారములు మెల్లగా సాగుచున్నవట.

హిట్లర్ మార్షల్ పెటేన్ మీదను, అతని ప్రభుత్వముమీదను పెరిగెని. ఫ్రెంచి కాలనీలు జర్మనీయు జనరల్ డీగాల్ శక్తి పైపోవుచేసేవా అని భయపడుచున్నాడు ఫ్రాన్సుమీద జర్మనీ మరల దురాక్రమణచేసినయెడల యుద్ధవిరామపు షరతులనుమీరి ఆఫ్రికాలోనుండి జర్మనీమీద యుద్ధం సాగించుటకు జనరల్ వేగాండ్, అడ్మిరల్ డార్లాన్, మార్షల్ పెటేన్ దృఢనిశ్చయం వహించినట్లు బెర్లినుకు తెలుపబడినది.

ఇటలీ వైఖరివల్ల పరిస్థితిలో ఇంకా చిక్కులు కలుగుచున్నవి. యుద్ధ విరామ షరతులను సిగాకరించి, ఫ్రాన్సులో ఇంకా ఆక్రమణలోలేని భాగాలవలఁక్రమించి, నీస్, కార్సికా ట్యూనిస్‌లను తనకువశలపరచవలెనని ఇటలీ కోరుచున్నది.

ఒకక్రొత్తపద్ధతిపై వ్యవహారించటానికి గాను ఈనెలలో హిట్లర్ ముస్సోలినీలు సమావేశముగుదురని అనుకొనుచున్నారు.

ఐర్లండు బ్రిటనుతో చేరే ఆలోచన

ఐర్లాండుపై జర్మనులు బాంబులు వేయుటవల్ల సీతలరా పాతసమస్య బైటికవస్తున్నది. అది ఏమనగా ఐర్లాండుతటస్థాన్ని నాజీ సంఘము. తటస్థాన్ని వదలడమా లేక బ్రిటిషు కామన్వెల్త్ మైత్రికిగాను ఇప్పుడేవదలడమా అనే సమస్య. హిట్లర్ తనకులాభించునని తోచినప్పుడు చెప్పకుండా క్రూరమైన మెరుపుదాడి చేయును. అంతకంటె బ్రిటిషు కామన్వెల్తు మైత్రికి అందులో ఒక భాగమైన ఐర్లండుయుద్ధంలో చేరవలసి వచ్చెదకదా అని ఆలోచిస్తున్నారు

హిట్లరు ఎత్తులు

బాల్కను రాజ్యములపైపునకు జర్మనిసేనలు పంపబడుచున్నట్లు వదంతులు వ్యాపించుచున్నవి కాని హిట్లరుదృష్టియంతయు బ్రిటనుపైనున్నదనియు, బ్రిటనును ఓడగొట్టిన అన్ని చిక్కులు అంతరించునని హిట్లరు తలచుచున్నాడని యు, అందుచే బ్రిటనుపై దాడిచేయుటకు హిట్లరు గొప్పసన్నాహములు గావించుచున్నాడనియు, ఈసన్నాహములకు మరుగుపరచుటకు బాల్కను ప్రాంతములకు జర్మనుసేనలను పంపుచు అధికముగ హుషారుచేయుచున్నాడనియు కొందరుతలచుచున్నారు ఆమెరికా ప్రభుత్వము విరివిగ ఆయుధసామగ్రిని బ్రిటనుకు యొసంగుటకుముందే బ్రిటనును లొంగదీయవలయునని హిట్లరు సంకల్పమైనట్లు చెప్పుచున్నారు, ఈకారణమువల్ల ఫ్రాన్సు, నార్వే, హాలండు, బెల్జియం, నార్వే ప్రాంతముల నుండి జర్మనీసన్నాహములనుగురించి వచ్చుచున్న వార్తలను ఆమెరికా ప్రభుత్వమువారు అతిశ్రద్ధగా పరిశీలించుచున్నారు.

హిట్లరు మెషీనును సంఘర్షణ

హిట్లరుకోరికలనుపట్టుకొనుటలో మార్గములు మెషీనులు ప్రతిఘటించుచున్నారు. ఈకారణం వల్ల విషీనుండివచ్చుచున్న వార్తలనుకూడ ఆమెరికాలో ఎక్కువప్రాముఖ్యమివ్వబడుచున్నది. బలాత్కారముగ హిట్లరుకోరికలను సఫలపరచుకొనుటకు హిట్లరుప్రయత్నించినచో విషీప్రభుత్వప్రముఖులు బ్రిటనుతోకలిసి జర్మనీకి ఎదురుతిరుగుదురనియు, ఉత్తర ఆఫ్రికాలో సేనలు వేగాండు సేనలు జర్మనీపై యుద్ధమును ప్రకటించుననియు ఆమెరికాలో కొందరు తలచుచున్నారు. పరిస్థితులు ఈవిధముగ పరిణమించిన ఆమెరికాకు ఎంతో సంతృప్తి కలుగును.

హిట్లరుకు ఇప్పుడు నాలుగు మార్గాలుమాత్రమే కర్తవ్యమైయున్నవి వాటిలో ఏదైనా జయము సరిగా లభించును అని సింగపూరు గారిప్పుడు ఆలోచించుచుండవచ్చునని రూటరు విలేఖరిఅనుచున్నాడు.

ఒకటి బ్రిటనుపైదాడి బ్రిటనునుఓడించినచో, హిట్లరు నిశ్చయముగ యూరోపుఖండమంతటికిని చక్రవర్తి కావచ్చును, ఉత్తరప్రపంచమునకంతటికిని కూడ అధిపతి కావచ్చునను ఆశయున్నది. కాని ఇంతవరకు బ్రిటనులొంగకుండుటవలన బ్రిటనుతో యుద్ధము ఎంతకష్టమైనపనియో హిట్లరుకూడ గ్రహించియున్నాడు

రెండవమార్గము ఇపుడు ఫ్రాన్సులో జర్మనుసేనలాక్రమించని మిగతభాగమునుకూడ ఆక్రమించుటయైయున్నది. ఇట్లు చేసినచో ఫ్రాన్సువారి యొక్క మధ్యధరాసముద్రపుఓడరేవులు హిట్లరుకు వశమగును, ఎంతో నంపదకూడ జర్మనులకు వశమగును. కాని ఇపుడు ఫ్రెంచివారి కాలనీలలో ఫ్రాన్సు జర్మనీకిలొంగరాదని వ్యాపించుచున్న భావమునుగమనించిన, హిట్లరు ఫ్రాన్సులో మిగిలినభాగమునుకూడ బలాత్కారముగ సనసేనలచే ఆక్రమింపజేసినచో, ఆకాలనీలు వెంటనే బ్రిటనుపైపురుగుట తప్పకపోవచ్చును. ఆకాలనీలవకంలో అనేకవాశకులున్నవి. ఆకాలనీలపై ఫ్రాన్సుయొక్క అధిపత్యముస్థిరముగా నెలకొనియున్న సమయంలో హిట్లరు ఫ్రాన్సులోని మిగతభాగమునాక్రమించుకొనబూనుచో అప్పుడుఇటివిపత్తుకూండక పోవచ్చును.

మూడవమార్గము బాల్కను రాజ్యాలనాక్రమణ. ఈబాల్కను రాజ్యాల నాక్రమించుటవల్ల జర్మనులకు లాభమేమనగా గ్రీసుకుదగ్గరగానుండే ప్రదేశమును తనవశంలోకి గైకొని, అక్కడికిలను సేనలనుపంపించి గ్రీసులతో పోరాడుచు అపజయములందుచున్న ఇటాలీయులకు తోడ్పడుటయేకాని బల్గేరియా యుగోస్లావియాలమీదికి జర్మను సేనలువస్తే టర్కీ, రష్యాలు ఇష్టపడక పోరాటమునకుదిగవచ్చును.

అఖరుమార్గమేమనగా స్పెయినుగుండా ఉత్తర ఆఫ్రికాకొరకు దండెత్తుట కాని ఇందువల్ల అంతదూరము సేనలను నడిపించినందుకు తగినమంచి లాభమేదియులేదు, మరియు జిబ్రాల్టరును భేదించడం కష్టమైనపని.

ఇటలీ వైఖరి

ఇటలీప్రభుత్వము జర్మనీతో సంబంధమువదలుకొని ప్రత్యేకముగ సంధిచేసికొనవచ్చునని కొందరు తలచుచున్నారు. యూజిన్ వెల్టు గారు ఇటలీరాజున నూతనసంవత్సరపు సందేశమంపిరి. ఇటలీప్రభుత్వము ప్రత్యేకముగ సంధిచేసికొనవలెననుసూచన ఈసందేశమువందున్నది.

గోలకొండ గ్రంథాలయము

(ఒక వశేజీతరువాయి)

రెండో ప్రపంచయుద్ధమా?

గ్రంథకర్త పేరు తెలుపలేదు, పుటలు ౧౩౭ వెల ఆరుఅణాలు దొరకుచోటు "సుందర మ పాతునుందకాన్ర గారు, ౧౭ సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కను)"

ఇది పూర్వముద్రితపత్రికలో నే ప్రకటితమైన పుస్తకముయొక్క రెండవ భాగము ఇంగ్లండులో సేడువారెండులో ప్రారంభమై యూరపుఖండపు నా నాదిశలకుజరిగి ఇంకను ఇతర ప్రాంతములకు నువ్యాపించుచు చేయున్న యుద్ధము ప్రారంభమునకు ముందు ఏఏఅవకాశములుండెనో వాటివివరణతో కథప్రారంభమైనది. అక్కడినుండి జరిగిన యుద్ధ ప్రవాహమున వాటిపరస్పరసంబంధ వివరణలో సహా విశదము చేయబడినది తుదిఅధ్యాయంలో ముందుకుఎవరెవరికి విజయానకాశాలున్నవను చిన్న చర్చ చేయబడినది. భావచాలమునోజ్ఞమైశిల్ప ధమునుతప్పక చదువవలెననిపింప జేయుచున్నది ఈ గ్రంథముయొక్క రెండుభాగములును ప్రతి గ్రంథాలయమందును ఉండదగినవి వార్తాపత్రిక లను ప్రతిరోజుచదువనివారికే గాక, ప్రతిరోజు పైపైన చదువుచున్నను విషయరహస్యములను సరిగాగ్రహించనివారికిని. నేటియుద్ధమును గురించి పూర్వోత్తరాదికథలో ఏ అంశము గాని అవసరపడిచూడదలచిన ఆంధ్రులకును ఈగ్రంథము రెండుభాగములును ఎంతో ఉపయుక్తములైనవి. ఆంధ్రశేఖర గ్రంథమాలవారీగ్రంథమును ప్రచురించుటలో చాలప్రశస్తమైనపని చేసినవారైనారని ఒప్పుకొనకతప్పదు.

ప్రజాపక్ష విద్యా మహాసభ

పర్బనీజిల్లాలో ప్రజాపక్షవిద్యా మహాసభ ఏప్రెల్ ౯, ౧౦, ౧౧ తేదీలలో పండితవినాయకరావు బ్యారిస్టరుగారి ఆధిపత్యములో జరుగుచున్నది. గోవిందరావునానల్ గారు ఆహ్వానసంఘాధ్యక్షులుగా నియమింపబడినారు. శ్రీనివాసరావు బోరీకర్ గారు కార్యదర్శిగా నియుక్తులైనారు.

అరకాలపాడు దుస్థితి

(ఒక విలేఖరి)

అరకాలపాడు ఖమ్మం మెట్టుకకు ౨౦ మైళ్ల దూరములోనున్న బంజరుగ్రామము ప్రభుత్వము వారిచే సాగుచేయింపబడుటకై పూర్వముయీయబడినస్థలము బంజరువారు గారు రైతులకు కౌలకియియూలేకుండా ఒకఎకరముభూమిని, రెండెకరములని చెప్పియీయుటయున్నూ పటేల్ కిస్తునసూలు చేయుటయున్నూ జరుగుతూవచ్చింది. తనసొంతసేద్యమునకు ముందుగావచ్చియున్నట నిక్కుటమొక లగుపనులు రైతులప్రజలకు శూన్యంగా చేసిపెడుతూవుండాలట బీదరైతులు ఏండెండ్లు పాపం విసిగివిసిగి శ్రమపడలేక ఊరువిడిచిలేచిపోయినారు, కొలందిదూరములోనే శ్రీరామగిరి అనేపేరుతో ఒక పూరుతయారుచేసుకున్నారు. సుమారురెండు మూడువందలయిండ్లుండేవి అరకాలపాడులో నేను పదియిండ్లు మాత్రమే యున్నాయి.

కొంతమంది బీదరైతులకు యిండ్లుకూడా పూడతీసుకొనిపోవు అవకాశములేకుండెనట కాని శేరుఅవన్ని పడిపోయేవున్నాయి నివసించేవారు లేక.

దొరగారు గుంటూరు కృష్ణాజిల్లాలనుండి రైతులకుఆశకల్పించి కవులకనికొందరిని విక్రయించెదననికొందరిని సేద్యగాండ్రను తీసుకొనివచ్చిరట. కాని ఆరైతులువీరిచరిత్ర సంగ్రహముగా తెలుసుకొనినంతనే వచ్చినతోవనే వెళ్లిరట.

ఒక్క చింతలపాడుఅను మరొకగ్రామముకూడా యీదొరవారిక్రింద చేయున్నది దానిస్థితి యింతకన్న ఎక్కువైనది రైతులుమరింత ఆవస్థకు పడినారు కొబోలు గ్రామము నామమాత్రావశేషమైయున్నది.

ఈబంజరువారు గారిక్రింద సుమారు ౧౫౦౦ ఎకరములభూమియున్నది. ప్రస్తుతము యిదంతయు సాగుబడిలేక బీడుగానూరియున్నదని విచారముకలుగకమానదు. అరకాలపాడు ఒక్కచింతలపాడు విడిచివెళ్లినరైతులు శ్రీరామగిరి, లచ్చిగూడెముఅను రెండుగ్రామములనిర్మించుకొని సుఖముగానుండిరి. కాని యిప్పుడిప్పుడు వారిలోనారికిపుల్లలుపెట్టుటకూడా జరుగుచున్నదట భగవంతుడు యిట్టిదొరలస్వభావములను మార్చి బీదరైతులను రక్షించుగాక!

చిత్ర ప్రతిబింబము

(స్వదే)

లక్ష్మీ [illegible]

[illegible] ఎక్కువ [illegible] వున్నవి. [illegible] ఆడవి జంతువులకలవు. కొలదిగా [illegible] ఒక చిరుతపులి ఎక్కువను [illegible] మంచి [illegible] ఎ, మేకలను [illegible]. నేను ఒక రైతు దొడ్డిలోనుండి కోడెదూడను [illegible] ఎన్ని కపాయ చేయవలెను [illegible] ఈ క్రూరజంతువుచే ఇంకెంతనష్టము వాటిల్లునోయని బీదరైతులుభయపడుచున్నారు. శాస్త్రీయగల అధికారులు ఈక్రూరమృగమునుజంపి రైతులకష్టము బాపెదరని ప్రార్థన.

నీరుకఱవు

ఈవేసు పంటలుపండకకఱవుపోగ నీటికఱవు కూడదాపరించినది. ఈపల్లె బొగడమీదయున్నది. గ్రామములోని [illegible] భావులలో [illegible] కలవు. నీళ్లకుచాల ఆయాసముకలుగుచున్నది మంచినీళ్ళభావిలేదు. ప్రతిగ్రామములోను సర్కారువారు లోకల్ ఫండు భావులతోడించిరి కాని ఈగ్రామమునకులేదు.

ఆర్యసమాజస్థాపన

(స్వ.వి.) మహబూబునగరం,౫-౪-౫౦ఫ

నిన్న ఉదయము ౧౦.౩౦లకు శ్రీయుత్. సాంబమూర్తి సిద్ధాంతరత్న గారు కొందరి ప్రేమిమిత్రులనుకలిసి, వారిప్రచారమునుసాగించి ఆర్యసమాజము స్థాపించి, యజ్ఞ సంస్కారములుజరిపి, సభ్యులకు యజ్ఞోపవీతధారణ కలిపిరి.

యం. నారాయణరావు వకీలుగారిచేతితో పతాకారోహణ జరుపబడెను. (౨౦) మంది వచ్చియుండిరి. ఆనందోత్సాహముతో ఓంకార జండాగీతమును పాడిరి. సమావేశము ముగిసెను.

సాయంత్రి ౧౦||-లకు శ్రీకోటకొండరెడ్డిలింగప్పగారి అధ్యక్షతలో సభజరుపబడెను. శ్రీ నారాయణరెడ్డిగారు, (శికింద్రాబాదు) ప్రార్థన సలిపిరి.

శ్రీసాంబమూర్తిగారు శ్రీశ్రీస్వామిదయానంద సరస్వతీగారి జీవితచరిత్రను సభ్యులకుకొంత తెలుపుచు, సమాజనియమములనుగూర్చి హిందీలో ఉపన్యసించిరి.

శ్రీమతి జి. యస్. దేవి గారికి సన్మానము

(స్వ.వి.) మహబూబనగరం,ఇస్ఫందారు ౫

నేటిరాత్రి శ్రీసీతారామాంజనేయ భక్తసమాజమునిక్కడనుండి "శ్రీసత్యాగర్వభంగ" మనుహరికథను శ్రీమతి జి. యస్. దేవిగారితో చెప్పించిరి, వీరు వరంగల్ నివాసినులు, హరికథలు కడు శ్రావ్యముగా చెప్పుచున్నారు. హరికథలవాలించుటకై వందలకొలందలజనములెచ్చేయుచున్నారు. వీరు అచ్చమాంధ్రభాషలో అధునిక పరిస్థితులను,అనాథ స్త్రీల సహాయమునుగూర్చితరచుగా ఉపన్యసించుచున్నారు.

సమాజమునిక్కడనుండి ఒక సన్మానపత్రమును మెడిల్ ను వీరికర్పించిరి.

వీరు సంతసము తెలిబుచ్చుటకు. మూరు, సన్మానపత్రము చదువుచుండగా, కంటనీరు పెట్టుకొనిరి. వీరిజీవితమంతయు దానిలో చిత్రింపబడియుండెను— వీరి క్రిందిరీతిగా ఉపన్యసించిరి. "అన్నలారా! మీరు నాకుచేయుచున్న సన్మానమునకు యోగ్యురాలిని కాకపోయినను మీరు సోదరప్రేమను తెలిబుచ్చుటకై ఈరీతిగా గౌరవించినందులకు కృతజ్ఞతాభివందనములర్పించుచున్నాను— సర్వాంతర్యామియగు నాతండ్రికి నాసంకల్పమును దృఢపరచి, సిద్ధింపజేసి, మీ యాశీర్వాదములతో ఈలాటి గౌరవజీవితము నే గల్గజేయవలయునని వేనకువేలువందనము లర్పించుచున్నాను."

సమాజము పేర పంచరత్నములల్లి వినిపించిరి.

మద్దుంషుమారీ సందర్భమున

నిజాంరాష్ట్రాంధ్రులకు సలహా

నారాయణగూడ సనాతనధర్మమహాసభ సికింద్రాబాదనుండి కార్యదర్శియగు శ్రీనాగపల్లి నీలకంఠముగారు ఒకలేఖనుపంపినారు.

ఈలేఖలో ఆర్యసమాజకులు ఏమిప్రచారము చేయుచున్నది తెలుపలేదు. అగిషయము తెలిపియుండిన బాగుండెడిది. అయినను మద్దుంషుమారీసందర్భమునవ్రాసినలేఖకాబట్టి నేను తెలిపికొనగలిగినదివిమనగా కులము,మతము,మాతృభాషయని వివరములువ్రాయించుకొనే సందర్భమున ఆర్యహిందీమాతృభాషయని వ్రాయించవలెనని ప్రచారముసాగించిన సాగించుచుండవచ్చును, దేశీయులు తమమాతృభాషయేదో తెలిసికొనకుండా తమకుమాతృభాషకాని ఇతరభాషలనుఅంధపారియముగ మాతృభాషయని వ్రాయించుకొనినచో ప్రయోజనమేమి? ఈవిధముగ తెలియక అమాయకములో ఎవరైన తమ మాతృభాషనుమాటుగ ఇతర భాషను వ్రాయించుకొనిన రిపోర్టులో సంఖ్యపెరుగును. అంతేకాని ఈవిధముగ వ్రాయించుకొన్న భాషకు వ్యాప్తికాజాలదు, ఈ విషయమున పొరబాటుతో తప్పుడువ్రాతవ్రాయించుకొనిన మన తెలుగువారిసంఖ్య రిపోర్టులలో తప్పుకావచ్చును. దానివల్ల ఆంధ్రులసంఖ్యతగ్గి చేకేవిధముగ నష్టముగలుగవచ్చును కావున తెలంగాణావాసులందరు ఈవిషయము ననుగ్రహించి తమతమకులములు, మతములుభాషావివరములను యదార్థముగ ఉన్నదిఉన్నట్టుగ వ్రాయించుకొనవలసినది కోరుతాను.

మం. రామచంద్రరావు
నిజాంరాష్ట్రాంధ్రమహాసభాధ్యక్షుడు.

హైదరాబాదు బజారు ధరలు

తేది ౧౦-౪-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లు ౯౦ తులాల వంతున

బియ్యము	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
కిచిడీ సాంబల్లు	౨౨	౦	౧
సంబల్లు	౨౨	౦	౭
ఢిల్లీలో గాలు	౨౧	౦	౦
రాంసాగర్లు	బజారులో లేవు		
నాగక్రాం	౧౬	౦	౦ నుంచి
	౨౧	౦	౦ వరకు
(కొత్త పాత ధాన్యం బట్టి)			
ఆర్కాటి	౨౦	౦	౦
కోనామణి	౧౭ నుండి	౨౦ వరకు	
బుడుములు	౧౪	౭	౦
దేశావరి	౧౫	౭	౦
గోధుమలు	౧౩	౦	౦
బన్సీ	౧౩	౦	౦
అమ్మర్కీ	౧౩	౦	౦
పోటీయా	౧౬	౦	౦
ఎర్రగోధుమలు	౧౨	౫	౦
జొన్నలు	౯	౪	౦
తెల్లజొన్నలు	౯	౧౨	౦
పచ్చజొన్నలు	౮	౪	౦
మడికట్టుజొన్నలు	౮	౭	౦
సెనగలు	౧౧	౭	౦
కందులు	౧౭	౦	౦
నుసుములు	౧౦	౭	౦
అలసలు	౧౨	౦	౦
సజ్జలు	౮	౭	౦
కుసులు	౮	౪	౦
పప్పు			
సెనగపప్పు	౧౫	౭	౦
కంది ,,	౧౬	౦	౦
పెసర ,,	౧౯	౦	౦
ఉలవ ,,	౧౩	౭	౦
మినప ,,	౧౭	౦	౦
పెసర ,,	౧౭	౭	౦
బెల్లము	౧ ౦ ౦	౧౧ ౦	౦
ఉప్పు	౧౨	౪	౦
రాళ్లగడ్డ	౯ ౭ ౦	౧౨ వరకు	
తెల్లనరుకు	౧౨ నుంచి	౨౦ వరకు	
చక్కెర మణుగు (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర ,, పల్లా	౧౬	౨	౦
ఖండచక్కెర ,, (౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ౧౨ సే	౫	౪	౦
అల్లం ,, ,,	౧	౧౨	౦
మణుగు ౧౨ సే			
కొబ్బరినూనె	౪	౯	౦
కుసుమనూనె ,,	౩	౫	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుసెనగనూనె ,,	౨	౧౪	౦
ఫుంటినూనె ,,			
కిరోసిన్ (గ్యాస్) ,, డబ్బా ౧కి			
నెయ్యి మణుగు ౪౦ సే			
బీదరునెయ్యి ,, ,,	౪౨	౦	౦
తెలంగాణా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦
బంగారు తు ౧కి	౫౦	౨	౦
వెండి ౧౦౦ తు	౬౭	౧౨	౦
తు ౧కి	౦	౧౧	౨
సవరీ ౧కి కల్దారు రూ	౨౭	౭	౦
మారకం			
పాలికి కల్దార్లు	౧౫	౧౩	౦
కల్దారుకు పాలీలు	౧౫	౧౧	౦
ఆముదాలు బస్తా	౧౧	౪	౦
వేరుసెనగ	౭	౪	౦
బుడ్డలు పల్లా ౧కి	౭	౪	౦
పప్పు పల్లా ౧కి	౧౨	౦	౦

గమనిక: —

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకాజాలరు.ఈ. నగరాలలో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని గొప్పవర్తకులు తమతమ కొనుముల ప్రకటనలు మా పత్రికలో వేసికొనినవారి వ్యాపారానికి పురోభివృద్ధి కలుగును.

కౌలుదార్ల శాసనం

సెలెక్టు కమిటీవారికి కొన్ని సూచనలు

(కంచినేపల్లి వెంకటరామారావుగారు)

కౌలుదార్ల హక్కులను నిర్వచించుటకొక శాసనం సెలెక్టుకమిటీవారి ఆలోచన కప్పగింపబడినది. కౌల్దార్ల నష్టకష్టాలనాలోచించుటానికొక కమెటీఏర్పాటై కలాగ్రామాలలో (ఏప్రాంతపువో?) పరిశోధనలుసాగించి ఒక చిత్తుశాసనం నిర్మించిరి. ఈసారిశాసనసభ సమావేశమై సభ్యుల ఆమోదాన్ని పొందితే శాసనమైయుండట.

దీంట్లో ముఖ్యవిషయం జాగీర్లప్రజలకు పట్టాలియ్యటం. ఇన్నిదినాలు జాగీర్దార్ల దయాధర్మాల కుపాత్రులై భూములనుసాగుచేసుకుంటున్న రైతులకుశుభవార్త జాగీర్లల్లోకూడా ఖాల్సాప్రాంతాలవలె బందోబస్తుచేసి భూమికిస్తునిర్ణయిస్తారు కనుక జాగీర్దార్లు తమదివ్యచిత్తానికి వచ్చినట్లుగా రైతులపైపన్నులువేయజాలరు. బందోబస్తు విషయంలోమాత్రం ఒకసందేహముద్భవపడుతుంది–బందోబస్తుఅంటే పన్నులనుపెంచేటందుకువచ్చే ఒకగండం వీరు భూమినిబట్టి పన్నువిధిస్తారు, వీరిపరిశోధనలో చవిటిపర్రవచ్చిందంటే దాంట్లో మట్టినోట్లోవేసుకొని వహవ్వా మంచిసారవంతభూమియని యకరానికిఅంరూపాయిలోఎంతో పన్నువడ్డిస్తారు. ఇదిగాకజాగీర్దార్లు వీరిని తమజేబులోవేసుకున్నారంటే ప్రజలనోట్లోమన్నే కనుక ఈవిషయంలో ప్రజాభిప్రాయాన్ని పాటించేటట్లుగా నియమాలేర్పాటుగావటం చుట్టుపట్ల గ్రామాలధారాలుగూడా దృష్టిలో ఉంచుకోవటంముఖ్యం ఈసౌకర్యంలేకుంటే బందోబస్తుచేసినా కూడా లాభంలేదు.

ఇతరఖాల్సాప్రాంతాల కౌలుదార్లస్థితి జాగీర్దారీప్రాంతపురైతులస్థితిని పోలిఉంటుంది. జాగీరురైతులకొక జాగీర్దారే భూస్వామి. ఖాల్సాప్రాంతపు కౌల్దార్లకెందరో భూస్వాములు. భూస్వామిని చిన్న జాగీర్దారనవచ్చును.

అసలీకౌల్దార్లుపుట్టుక కేమికారణం? దీనికిజవాబు ఇంతే వ్యవసాయంచేసికోలేనివారికి వందలయకరాల భూములుండటం కష్టించిదున్నే వారికి గంటెడుభూమికూడ లేకపోవటంమూలాన వారు పైవారివద్దకువెళ్లి భూమిసేద్యానికిబదులు భూస్వామికిలాభంగల్గించే ప్రతిఫలంఇచ్చేటందుకొప్పుకొని భూమిసాగుచేసేవాడేకౌల్దారు. భూస్వామికవకిష్టంలేనప్పుడు కౌల్దారును తొలగించివేయవచ్చు. భూస్వాములు తమ ఇండ్లలోపడే అవసరాలకు తమకౌల్దార్లతో వెట్టి సామాన్యంగా తీసుకోవటములవాటు, ఇంతేకాకుండా భూస్వాములు తమకు డబ్బుఅక్కరపడ్డప్పుడు వడ్డీలేకుండానో లేక స్వల్పవడ్డీమీదనో ఇవ్వమని కౌల్దార్లను నిర్బంధించడంకూడాకద్దు. ఏకొంచెంకొర్కెనైనా చెల్లించకపోతే ఇతనికి ముప్పువస్తుంది. కనుక ఖానూన్లో "ఆరేండ్లు వరసగా సేద్యంచేసిన కౌల్దారును అతడుసక్రమంగా కౌలుపైకంఇస్తూంటే భూమికేనష్టము కల్గించకుండా ఉన్నంతసేపు అతన్నితొలగించవీల్లేదు" ఆరేండ్లు వరసగా సేద్యంచేసినకౌల్దారకే సౌకర్యంగలిగించటంలెక్కన వాండ్లకేసౌకర్యం లేకపోవుట మన్యాయమనిపిస్తుంది. ఆరేండ్లు వరుసగా సేద్యంచేయాల్నన్న నిర్బంధంతీసి ప్రతికౌల్దారున్నుకూడా అకారణంగా తీసివేయకుండా పైకారణాలున్నట్లయితే తొలగించవీలుంచితే దీనివల్ల కౌల్దారుభూస్వాములు లాభంపొందుతారు. భూస్వాములు తాము స్వయంగా సేద్యంచేయదల్చుకుంటే ఒకయేడుముందునోటీసిచ్చి వారినితీసివేయవచ్చును. అన్ననియమంవల్ల భూస్వాములహక్కుకూడా రక్షింపబడ్డది–

తాము మాఫీలవల్లలాభాలవనుభవిస్తు ఎండేదిపండేదిమా కవసరంలేదు మాకుమా కౌలురకంకావలెనని కక్కుంచేనీచాశయపూరిత దౌర్జన్యాన్ని, భూస్వాములకు మాఫీలుదొరికితే కౌలుదార్లకూడ వాళ్లు భూస్వాములకిచ్చే ప్రతిఫలంలో తగ్గించిఇచ్చేఏర్పాటుచాలాఉదారాశయపూరితం ఒకొక్కసారి భూస్వాములు దురాశాపీడితులై కౌలుకరకమెక్కించే ప్రయత్నంచేయుసందర్భాలలోవిషయంలో తగాదాల తహసీల్దారువద్ద మొరపెట్టుకొనేహక్కుఇవ్వటం, తనపక్షంలో సాక్ష్యంప్రవేశపెట్టుకొనుట కనుకూలంగా భూస్వామి తనకౌల్దారుకు రసీదివ్వాలెనన్న నిర్బంధంపెట్టుటం బాగున్నది.

శాసనబాహ్యస్వరూపం బాగానేఆనిపిస్తున్నదికాని శాసనం సంపూర్ణస్వరూపాన్ని పొందేటప్పటికి ఈరూపంగోల్పోతుందేమోనన్నదే సందేహం–ఇదివరకు భూమ్యాక్రమణశాసనం చేయబోయేముందు ప్రకటనలో ప్రకటన ఉదారపూరితంగానె అనిపించిందిఆ దానిజస్వరూపంబయటపడేటప్పటికి కులకక్షలమీద ఆధారపడి. ఎంతోమంది వ్యవసాయంమీద జీవించేవారికి అటంకాలుకల్పించినట్లుగా దీంట్లోకూడా బోలెడురక్షణలు పెట్టకుండా ఉండునుగాక–

జనవరి పరిగణన యందలి చిక్కులు

గత జనపరిగణన[౧౯౩౧ఫసలి] కాలములో ఈ సంస్థాన ప్రజలగురించి విషయములను సేకరించుటకై సిద్ధముచేయబడిన ఆమ్నపత్రము మొదలగువానిలో ఉర్దూభాష, మరియు ఆయాప్రాంతములందలి ప్రజలచే వ్యవహరింపబడుచుండుభాష అనగా తెలుగు, మహారాష్ట్రము, కన్నడము, [ఉర్దూ–తెలుగు లేక,ఉర్దూ–కన్నడములేక, ఉర్దూ–మహారాష్ట్రము]ఉండినవి ఉల నాకుజ్ఞాపకముండుటరియేగాక, ఆకాలములో పైబాధ్యతానిర్వాహణములో చేయూతయొసగినవారికలనకూడా తెలిసికొంటిని, కాని ఈ౧౩౫౦ఫసలీలో అన్నిపత్రములు కేవలము ఉర్దూతోనే అచ్చువేయించబడి తనఖీసాజాలకును, షుమారుకునింబాలకున్ను పంపబడినవి. పైవారిలో ఉర్దూ బొత్తిగాఎరుగనివారును, నిజాంరాష్ట్రమందు జనించి మనప్రభుత్వమువారి విద్యావిధాన ప్రభావముచేత దైనిక జీవితమున కేలాంటిఆటంకము కలుగకుండ ఉర్దూనభ్యసించి నామమాత్రముగ ఉర్దూ ఎరిగినవారనిపించుకొనువారునుఎందరోకలరు

అందువలన ఈజనపరిగణన నిర్వాహణసందర్భమున సహజముగా ప్రతిప్రభుత్వశాఖలో వాడబడునటువంటి సాంకేతిక వివరములను తెలిసికొనజాలక మిక్కిలి అవస్థలపాలుకావలసి వచ్చుచున్నది. భాషరానికారణమున పైబాధ్యతనుండి తప్పించుకొనుటకును వీలులేకపోవుటచే విధిగా భారమువహించక తప్పుటలేదు. కాని వారసమర్థులై ఉర్దూభాషాప్రవీణులగువారి నాశ్రయించి వారికోరికతీర్చి ప్రసన్నతనొందించి చిక్కులపాలు కావలసివచ్చుచున్నది.

వట్టికోట ఆళ్వారుస్వామి

నవయువక ముదిరాజు సభ

సికింద్రాబాదు (దక్కను) ఇస్ఫందారు ౭ [illegible] ఆదివారం సాయంత్రము [illegible] టలకు సికింద్రాబాదులో [illegible] సర్విలియంబార్టన్ పాఠశాలలో శ్రీయుత డాక్టరు సత్యనారాయణ [illegible] గారి అధ్యక్షతలో నవయువక ముదిరాజు సభజరిగెను. అందు సుప్ర[illegible] వందన ముదిరాజు [illegible] శ్రీయుత [illegible] ముదిరాజ, ఏ ఎస్ ముదిరాజు [illegible] ముదిరాజు గార్లు విద్యాభివృద్ధి, మరియు ఐకమత్యమునుగూర్చి ఉపన్యసించిరి. సభ సికింద్రాబాదులో ఒకనవయువక ముదిరాజుసభ [illegible] చుటకు తీర్మానింపబడినది.

సంవత్సరము చందా
౬ - ౪-౦ రూపాయిలు
ఆరుమాసాలకు
౩ - ౪ - ౦
బ్రిటిషిండియాకు
సాలినందా
౫-౮-౦ రూపాయలు.
వాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions
Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | Hyderabad-Dn. | Monday 13 January 1941 | Number 70

ప్రజాస్వామికాలకు సహాయపడే బడ్జెటు

రూజ్వెల్టుగారి వివరణ

ఇతరదేశముల స్వాతంత్ర్యమును భంగపరచుచున్న జర్మనీ, ఇటలీ రాజ్యములను తానుచేసిన గట్టిహెచ్చరికను బలపరచుటకు అమెరికా సంయుక్తరాజ్యములో సైన్యమును ఆయుధసంపత్తిని వృద్ధిచేయుటకై చేయదలచిన అపార సైనికవ్యయమును అధ్యక్షులగు రూజ్వెల్టుగారు జనవరి ౮వ తేది వివరించిరి. ఈ సైనికవ్యయమును, దీనితోపాటు అమెరికా సంయుక్తరాజ్యపు ఆర్థికోన్నతికై రూజ్వెల్టుగారిన్ని సంవత్సరములుగా సాగించుచున్న "న్యూడీల్" కార్యక్రమమును కొనసాగించుటకు వలయువ్యయమును ముందు సంవత్సరపు ఆయవ్యయపు అంచనాలలో ప్రధానాంశములు.

సైనికవ్యయము

౩ఏళ్ళలో [illegible] లక్షల డాలరులు సైన్యముకొరకు, దేశరక్షణకొరకు ఖర్చుపెట్టబడును. పరిస్థితులనుబట్టి ఇంకనుఎక్కువఖర్చు అవసరముగా అందుకు వెనుదీయను "సర్వప్రజాస్వామిక రాజ్యముల రక్షణకు అమెరికాసంయుక్త రాజ్యము విశదమగు కార్యక్రమమేర్పరచుకొన్నది" అని రూజ్వెల్టుగారు విశదపరచిరి. అల్లకల్లోలముగానున్న ప్రస్తుత ప్రపంచపరిస్థితులలో తటస్థించగల ఎట్టిఅపాయమునయినను ఎదుర్కొనుటకు సరిపోవునట్టి నౌకాదళమును విమానదళమును నిర్మించు నిశ్చయమును వారువెల్లడించిరి. అంతేకాక స్వాతంత్ర్యసంరక్షణార్థము జర్మనీ, ఇటలీరాజ్యములతో పోరుచున్న ప్రజాస్వామిక రాజ్యములకు వలయు ఆయుధసామగ్రిని నిరంతరము పంపగలుగుటకూడ అత్యవసరమనిరి.

టాంకుల సాయుధశకటముల దళములకు సంబంధించిన సైన్యమును రెండింతలుచేయుటకును, యుద్ధనౌకలను హెచ్చుగా నిర్మించుటకును, విమానములను ఎక్కువగాతయారుచేసి సైనికుల సంఖ్య హెచ్చించుటకును సాధ్యమైనంత ఎక్కువ ఆయుధాల నుత్పత్తి చేయుటకును, పౌరజనమునకు శిక్షణయొసగుటకును ఏర్పాటు గావింపబడును. పౌరులలో స్త్రీపురుషులు [illegible] లక్షల మంది తుపాకీ శిక్షణ పొందుచున్నారు: ఇంకను హెచ్చగలదు.

దేశరక్షణావసరమగు పరిశ్రమలకు వలయు సంతమంది కార్మికులను ఇతరపరిశ్రమలనుండి తెచ్చుకొనుటకు ప్రభుత్వమువారు తగినఅధికారము గైకొనెదరు, ఆయుధములనుతయారుచేయు పరిశ్రమ అయజమానులు మితిమీరినలాభములను సంపాదించుకొనుటకు వీలులేకుండ చట్టముగావింపబడును.

పై సంవత్సరపు ఆయవ్యయము

[illegible] జూనునెలనుండి, [illegible] జూను నెలవరకుగల సంవత్సరమునకు మొత్తం [illegible] లక్షల డాలర్లు ఖర్చుపెట్టబడును. అనగా ఇప్పటి సంవత్సరపు వ్యయముకన్న వ్యయమునూటికి [illegible] చొప్పున అధికము. పైనతెలిపిన ఖర్చు మొత్తములో నూటికి [illegible] వంతు అనగా [illegible] లక్షల డాలర్లు సైనిక, దేశరక్షణశాఖల వ్యయము. ఈ వ్యయము ఇప్పటిసంవత్సరపు దానికన్న నూటికి [illegible] చొప్పున హెచ్చు.

[illegible] సంలో [illegible] లక్షల డాలర్లలోటు తేలగలదు. ఆ సంవత్సరములో ఈ లోటు [illegible] లక్షల డాలర్లు మాత్రమే.

ఈ అపారమగువ్యయమును భరించుటకై ప్రభుత్వంవారు ప్రజలదగ్గర ఋణము గైకొన వలసియుండుటచేదని రూజ్వెల్టుగారు వ్యక్తపరచిరి.

క్రొత్త పన్నులు

హెచ్చుపన్నుల మూలంగానే చాలా మొత్తము వసూలుచేయ సంకల్పమైయున్నది.

శత్రువుల కుట్రల భగ్నపరచు యత్నములు

శత్రుప్రేరితములయిన కుట్రకార్యములను భగ్నమొనరించుటకు నియమించిన సిబ్బందిలో [illegible] మందినిచేర్చుటకు [illegible] లో ఏర్పాటుగావింపబడును. గతయుద్ధసమయమున ఇట్టిసిబ్బంది [illegible] మందివరకు హెచ్చెను. ఇప్పుడిప్పటికే ఇంతసిబ్బందితయారైనది.

అమెరికా నౌకాదళములో మూడుశాఖలు

అమెరికా సంయుక్తరాజ్య నౌకాదళశాఖా కార్యదర్శి కల్నల్ నాక్సుగారు ప్రకటించిరి. ఒకభాగము అట్లాంటిక్ సముద్రములోను, ఒకభాగము పసిఫిక్ సముద్రములోను పనిచేయును. మూడవభాగము ఆసియాఖండములో పనిచేయుటకుద్దేశింపబడినది. నౌకాదళసైన్యములో [illegible] వేల మందిని క్రొత్తగాచేర్చుకొనుటకు రూజ్వెల్టుగారు సమ్మతించిరి,

జర్మనులాక్రమించని ఫ్రాన్సుపిల్లలకు అమెరికానుండి ఆహారము

రూజ్వెల్టుగారు స్వయంగా బ్రిటిషుప్రభుత్వమును కోరినందున, జర్మనులాక్రమించని ఫ్రాన్సులోనిపిల్లలకు ఆహారం, బట్టలుతీసుకొనివచ్చే నావను బ్రిటిషుదిగ్బంధనలోనుండి వెళ్ళనిచ్చుటకు బ్రిటిషు ప్రభుత్వంఅంగీకరించినది. ఆహారము, బట్టలు అమెరికను రెడ్‌క్రాసువారి కఠినపరిశీలన క్రిందపంచబడవలెను. ఇందువల్ల, ఫ్రాన్సుపై దిగ్బంధనంచేసే బ్రిటిషువిధానంలో మార్పేమీ ఉండదు.

ఇదివరలో ఇదేవిధంగా ఆహారంపంపవలెనని అమెరికా మాజీఅధ్యక్షుడు హూవరుగారు సూచించగా ఒప్పుకొనని బ్రిటిషుప్రభుత్వంవారు ఇపుడుఒప్పుకొనుటగొప్పవిషయము.

గ్రీన్లెండులో అమెరికాసేనలు

గ్రీన్లెండు డెన్మార్కు దేశానికిచెందినది. ఈ డెన్మార్కు ఇపుడుజర్మనీవారి ఆక్రమణలోఉన్నది. ఈగ్రీన్లెండు అమెరికాలో ఉత్తరభాగమంతటికి సమీపము ఇదిప్రపంచములోకల్ల పెద్దదీవి. ఈలంకలో నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు ఏర్పరచుకొన్నవారలు ఉత్తర అమెరికాలోని అమెరికాసంయుక్త రాజ్యము కెనడాలనుండి బ్రిటనుకుజరిగే రాకపోకల రహదారికి ఉపద్రవంకలిగించుటకువీలగును మరియు అమెరికాఖండంనుండి అట్లాంటిక్ సముద్రంమీద నార్వే స్వీడనుదేశములకు పోవలెననిన, గ్రీన్లెండు మీదుగా పోవుటయేదగ్గరిత్రోవ ఈకారణంచే గ్రీన్లెండులో అమెరికను సైనికులు, పోలీసులు ఉంచబడుచున్నారుఅని అక్కడినుండి డెన్మార్కు కువచ్చిన క్రియొలైట్ గనులపనివారలుచెప్పినట్లు ఒకవార్తవచ్చియుండెను. కాని అమెరికాసంయుక్తరాజ్యప్రభుత్వంవారు అదిఅసత్యమనినారు. అయితే గ్రీన్లెండుకు ఆయుధసామగ్రిఅమ్ముటకే ర్పాట్లుజరుగుచున్నట్లుమాత్రము ప్రభుత్వమువారు ఒప్పుకొన్నారు.

హైద్రాబాదుదక్కన్ సెంట్రల్ బ్యాంకు

[illegible] లో పైబ్యాంకుయొక్క మొత్తము లాభము పూర్వసంవత్సరపు మిగులుతోసహా రూ [illegible]. వాటాదారులకు చెల్లించిన మొత్తము డివిడెండు రూ [illegible] అనాయుప్పున్ను. సూపర్ టాక్సులకుగాను వేరేతీయుబడినమొత్తం రూ [illegible] నికింగుఫండుకు మార్చినది రూ [illegible] రిజర్వునిధికి మార్చినది రూ [illegible] ఉద్యోగులబోనసుకై [illegible] పోగా మిగులు రూ [illegible]

కొలంబసుఖ్యాతికిభంగము

అమెరికా అంతకుముందేభారతీయులకు తెలుసును

చమన్‌లాల్ అను ఢిల్లీపత్రికాలేఖకుడు (జర్నలిస్టు) జనవరి [illegible] వ తేదిన తిరువాన్కూరులోని త్రివేంద్రంలో ఉపన్యసించుచు హిందువులు కొలంబసుకంటె ఎన్నిరోశతాబ్దాలకుముందేఅమెరికాను కనుగొనియుండినట్లుచెప్పిరి. అప్పుడుభారతదేశంనుండి నానాదేశాలకు భారతీయులుపోయియుండిరనియు, అట్లేఅమెరికాకుకూడ పోయియుండిరనియు చెప్పిరి. దక్షిణాత్య భారతీయులు భారతీయవిజ్ఞానమును విదేశములకు వ్యాపింపజేయుటలో ఎంతోపనిచేసియుండిరనిరి, ఇండోచైనాలో రెండువేలఏండ్లవరకు సంబంధించిన రికార్డులున్ను జావా, బాలి, పసిఫికుదీవులలోను హిందూసంస్కృతి లక్షణములను అందుకునిదర్శనములనిరి. అమెరికాలోదేవాలయముల ఫోటోలనుచూచినచో ఆదేవాలయాలుదక్షిణభారతదేశములోని దేవాలయాలవలె కనపడుననిరి, వాటిలో వేయిస్తంభాలదేవాలయమొకటి యున్నదనిరి. మధ్యఅమెరికాలోను, దక్షిణఅమెరికాలోను వర్ణాశ్రమపద్ధతులుండినట్లు నిదర్శనములు కానవచ్చినవి. ఇన్కాప్రభువులు వర్ణాశ్రమపద్ధతిపై నిష్కళంకమైనరామరాజ్యమును జరిపినారనిరి.

కాంగ్రెసుఅధ్యక్షునికి శిక్ష

కాంగ్రెసుఅధ్యక్షుడగు మౌలానా అబుల్‌కలాంఆజాదుగారిని అరెస్టుచేసినసంగతి వినియుంటిమి వారినిగురించి అలహాబాదునగర మేజిస్ట్రేటు నైని సెంట్రల్ జెయిలులో విచారణచేసి [illegible] నెలలసామాన్యఖైదుశిక్షవిధించిరి. "ఏ" తరగతి సౌకర్యములను సిఫారసుచేసిరి. కాంగ్రెసుప్రధానకార్యదర్శియగు ఆచార్యకృపలానిగారు విచారణసమయంలోనుండిరి ఆజాదుగారుడిసెంబరు [illegible] వ తేదిన అలహాబాదులో ఇచ్చినఉపన్యాసము యుద్ధప్రతికూలమైనదికాబట్టి శిక్షార్హమని మేజిస్ట్రేటుగారుచెప్పిరి. ఆజాదుగారు తనఉపన్యాసాన్ని పోర్టుహాండులో వ్రాసికొన్నవారి వ్రాతలో సరిగానివి చాలాఉన్నవనిచెప్పిరిగాని, మొత్తముమీద అందులోతానుబోధించినట్లు తెల్పబడిన కాంగ్రెసువిధానముసరిగానే తెల్పబడినదనిరి. అడ్డుసవాళ్లుచేయుటకు ఆజాదుగారిష్టపడలేదు.

జ్వరమువచ్చునపుడు, తేర్గడజెందుకాల మందుతీసుకొనదగు ఆహారము

రోగపరీక్షయందు కనునించిన ముఖ్యవిషయములు:

జ్వరముచే బాధపడువారిని పరీక్షించగాకొన్ని ముఖ్యవిషయములు కనిపెట్టబడినవి. శరీరఉష్ణత హెచ్చుట భరించరానితలనొప్పి, ఎక్కువ వేడిమి, వెంటనేవణుకునంతటి చలి ఇవన్నియుకలుగుటకు కారణముజ్వరపువిషము నరములలో, స్నాయువులలో ప్రవహించుటచేత ఈవిషయము సకలావయవములను నీరసము గాజేసి రోగిని శక్తిహీనునిగాజేయును.

రోగియొక్క కడుపు నిర్బలమైనందున ఘనఆహారము సహించదు. స్నాయువులకు ఏలాగుశక్తినిగలుగజేయగలయునో తెలిసికొనుటకష్టము. ఆస్పత్రులలో రోగులకు హార్లిక్సునుఇచ్చి దానిఅద్భుతఫలితమును చూపెట్టినారు, ఇది పందకువంటి పుష్టినిచ్చునదిగాన నిర్బలమైనజీర్ణకోశములో సులభముగాజీర్ణమగును. తేర్గడకాలమును తగ్గించును. ఇందుకుగాను సాధారణముగా అన్నిఆస్పత్రులలోను దీనిచే జ్వరబాధితులకు ఇచ్చువిర్పాటుచేసినారు.

కాంగ్రెసు సత్యాగ్రహ విశేషాలు

బక్రీదుపండుగలో సత్యాగ్రహనిషేధము

బక్రీదుపండుగరోజులలో బొంబాయి పట్టణంలో సత్యాగ్రహము అపవలెనని బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసుసంఘాధ్యక్షుడు ప్రకటించెను. అందుచే జనవరి [illegible] బుధవారము ప్రారంభించవలసిన సత్యాగ్రహం [illegible]వ తేది శుక్రవారం ప్రారంభించబడునని తెలిపినాడు.

అరెస్టుచేయబడనివారి కర్తవ్యము

ఇంతవరకు గాంధిమహాత్ముడు సత్యాగ్రహులు యుద్ధప్రతికూలమైన కొన్ని కేకలువేయవలెనేగాని. ఉపన్యాసాలనీయరాదని చెప్పియుండిరి. కాని అనేకులవల్ల అరెస్టుకానివారు ఉపన్యాసాలివ్వవచ్చునని త్వరలో గాంధిమహాత్ముడిపుడు ఉత్తరువులీయవచ్చునని తెలియుచున్నది. గాంధిగారి ఈనిబంధనలననుసరించి నాగపూరు కాంగ్రెసుసంఘాధ్యక్షుడు కొన్ని చిల్లర నిబంధనలనుచేసినాడు. మొదట యుద్ధవ్యతిరేక కేకలను అరెస్టుకాని సత్యాగ్రహులు ఇండ్లకుతిరిగిపోక ఒకగ్రామంతర్వాత మరొకగ్రామానికి పోవుచు యుద్ధవ్యతిరేకపు కేకలువేయుచు, అవసరమైన చోట ఉపన్యాసాలుకూడ చేయవచ్చుననియు, తిరిగి ఇల్లుచేరుకొన్నచో మరలసత్యాగ్రహం చేయుటకు క్రొత్తగా అనుమతిపొందవలసి ఉండుననియు వారు నిర్ణయించినారు. అరెస్టుకాని సత్యాగ్రహి మాటిమాటికి తనసత్యాగ్రహ కార్యక్రమమును గురించి ప్రభుత్వాధికారులకు తెలియబరచవలసిన జరూరులేదు. దారినపోవువ్యక్తులనుగాని, బండ్లనుగాని, వారలఇష్టంలేనిది సత్యాగ్రహి అపరాదు-పిలువని పేరంటంగా ఎవరియింటి ఆవరణలోకిగాని చేరి సత్యాగ్రహంచేయరాదు. బండ్లపైపోరాదు- అధికారం చెలాయించువాని మాదిరిగ సత్యాగ్రహి కేకలువేయరాదు. నచ్చజెప్పువానివలె సౌమ్యంగా చెప్పవలెను.

పసిపిల్లలతల్లుల నిషేధం

అమలాపురం తాలూకాలోని కాంగ్రెసువాది చాగంటి అచ్యుతలింగంగారును, వారిసతీమణియు జనవరి [illegible]వ తేదిన గాంధిగారితో సంభాషించిరి. అసతీమణి తూర్పుగోదావరిజిల్లాబోర్డులో కాంగ్రెసుసభ్యురాలు. ఆమె ఈ వారంలో సత్యాగ్రహం చేయవలసియుండగా మహాత్ముడు ఆమెకు రెండుఏండ్లకుమారుడున్నందున, పసిబిడ్డలతల్లులు సత్యాగ్రహం చేసినచో పసిబిడ్డలకు జైలులో పోషణసరిగానుండక, బిడ్డలు చెడుదురుగనుక అట్టివారు సత్యాగ్రహంచేయరాదని ఆపినారు.

స్థానికస్వపరిపాలన సంస్థల సభ్యుల నిషేధము

స్థానికస్వపరిపాలన సంస్థలగు పురపాలకసంఘాలలోను, జిల్లాల,తాలూకాలబోర్డులలోను సభ్యులుగానుండు కాంగ్రెసువారు ప్రస్తుతము సత్యాగ్రహము చేయరాదని గాంధిగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శిగారికి ఆజ్ఞయిచ్చినారు.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A B.L